# 22ఏపై వాస్తవాలేంటో అసెంబ్లీలో చెబుతాం

## పేదలకు విలువైన స్థలాల్లో ఇళ్లు కడితే ఓర్వడం లేదు

## మీడియాతో చిట్‌చాట్‌లో పొంగులేటి



**హైదరాబాద్ పెన్ పవర్:** నిషేధిత భూముల జాబితా సమస్యలను పరిష్కరించాక కూడా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపణలు చేయడం కేవలం బురద చల్లే ప్రయత్నం కాక మరేమిటని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. త్వరలో జరిగే శాసనసభ సమావేశాల ద్వారా 22ఏ భూముల విషయంలో వాస్తవాలేంటో ప్రజలకు చెబుతామన్నారు. సమగ్ర సర్వే ద్వారా గ్రామాల్లో ఆబాదీ, పట్టా, ప్రభుత్వ భూముల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని గ్రహించిన ప్రతిపక్షాలు నిషేధిత జాబితా పేరుతో మైండ్‌గేమ్ ప్రారంభించాయన్నారు. మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మంత్రి మాట్లాడారు.

-6 లో






292 సాయిబాబా నగర్ డివిజన్ పర్యటనలో స్థానికులతో వినోద్..


# సూరారం ఆర్‌జికే సమస్యలపై..

# సిఎంసి నిర్లక్ష్యపు నీడ..!

## గుంతల రోడ్లు.. నిలిచిన మురుగునీరు.. పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు..

- అధ్వాన్నంగా రోడ్లు.. నిద్రావస్థలో అధికారులు..? అంటూ స్థానికులు ఆగ్రహం.
- మురుగునీటితో ప్రజలు ఇక్కట్లు.. శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూపులు..
- చెత్త కుప్పలతో పారిశుధ్యం అస్తవ్యస్తం.. పర్యవేక్షణ మరిచిన యంత్రాంగం..?
- ప్రజల ఫిర్యాదులకు స్పందన కరువైంది.. అధికారులు పట్టించుకోరా..?
- కాలనీలో సమస్యలు కళ్లముందే ఉన్నా.. క్షేత్రస్థాయి పర్యటనలు ఏవి..?
- ఆర్‌జికే ప్రజల గోడుకు సిఎంసి అధికారులు సమాధానం చెప్పాలన్న వారాల వినోద్..

-4లో



బీఆర్ఎస్ సీనియర్ నేత వారాల వినోద్ కుమార్..

- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..! పర్యటనకు మొహం చాటేస్తున్న అధికారులు..
- సమస్య పరిష్కారానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫోన్ చేసినా స్పందన లేదు..?
- వెంటనే పరిష్కారం చూపాలన్న బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ డిమాండ్..

హైదరాబాద్‌లో నిమజ్జనం వివాదం:

# హైడ్రా వర్సెస్ గణేశ్ ఉత్సవ సమితి

- హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనంపై కొత్త వివాదం
- తాము అభివృద్ధి చేసిన చెరువుల్లో నిమజ్జనం కుదరదన్న హైడ్రా
- అడ్డుకునే అధికారం హైడ్రాకు లేదన్న గణేశ్ ఉత్సవ సమితి
- యథావిధిగా అన్ని చెరువుల్లోనూ నిమజ్జనం చేస్తామని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో విగ్రహాల నిమజ్జనంపై మరోసారి వివాదం నెలకొంది. తాము పునరుద్ధరించిన చెరువుల్లో విగ్రహాల నిమజ్జనాన్ని అనుమతించబోమని హైడ్రా స్పష్టం చేయడంతో ఈ వివాదం రాజుకుంది. అయితే, ఈ నిర్ణయాన్ని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్రంగా వ్యతిరేకించింది. హైడ్రా ప్రకటనపై గణేశ్ ఉత్సవ సమితి ఘాటుగా స్పందించింది. విగ్రహాల నిమజ్జనాన్ని అడ్డుకునే అధికారం హైడ్రాకు లేదని సమితి స్పష్టం చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని అడ్డుకోవాలని చూడటం తగదని, ప్రతి ఏటా మాదిరిగానే నగరంలోని అన్ని చెరువుల్లోనూ నిమజ్జనం నిర్వహించి తీరుతామని ఉద్ఘాటించింది.

హిందూ పండుగలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని ఉత్సవ సమితి పేర్కొంది. విగ్రహా నిమజ్జనం వల్ల చెరువులు కలుషితమవుతున్నాయనడానికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని వాదించింది. ఇరుపక్షాల మధ్య నెలకొన్న ఈ భిన్న వాదనలతో ప్రస్తుతం నిమజ్జనంపై గందరగోళం నెలకొంది.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి




## కేసీఆర్ పేరు వింటేనే రేవంత్ రెడ్డి

# వణికిపోతున్నారు

- రాష్ట్రంలో నీటి ఎద్దడి ఉన్నా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదన్న జగదీశ్ రెడ్డి
- అవినీతి సొమ్మును లెక్కించుకోవడంలో నిమగ్నమయ్యారని విమర్శ
- ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాట ప్రారంభిస్తున్నామని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరు వింటేనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అనుక్షణం భయంతో వణికిపోతున్నారని, ఆ భయం కారణంగానే ప్రతిరోజూ అనుచిత మాటలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తీవ్రమైన నీటి ఎద్దడి

-6 లో

## విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోంది:

### తలసాని శ్రీనివాస్ యాదవ్

- మిగతా 6లో...



# పుచ్చకాయనే కేక్‌గా కట్‌చేసిన పర్యావరణ ప్రేమికుడు



వినూత్న రీతిలో సామాజిక వేత్త రవిందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..

ప్లాస్టిక్ వాడొద్దు.. విస్తరాకులు, చేతి సంచులు వాడాలని ప్రజలకు సందేశం..

ప్లాస్టిక్ నిషేధించాలని మహిళలతో ప్రమాణం చేయిస్తున్న రవిందర్ ముదిరాజ్..

-5లో



292 సాయిబాబా నగర్ డివిజన్ పర్యటనలో స్థానికులతో వినోద్..

# సూరారం ఆర్జికే సమస్యలపై..

# సిఎంసి నిర్లక్ష్యపు నీడ..!

## గుంతల రోడ్లు.. నిలిచిన మురుగునీరు.. పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు..



బీఆర్ఎస్ సీనియర్ నేత వారాల వినోద్ కుమార్..

- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..! పర్యటనకు మొహం చాటేస్తున్న అధికారులు..
- సమస్య పరిష్కారానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫోన్ చేసినా స్పందన లేదు..?
- వెంటనే పరిష్కారం చూపాలన్న బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ డిమాండ్..

- అధ్వాన్నంగా రోడ్లు.. నిద్రావస్థలో అధికారులు..? అంటూ స్థానికులు ఆగ్రహం.
- మురుగునీటితో ప్రజలు ఇక్కట్లు.. శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూపులు..
- చెత్త కుప్పలతో పారిశుధ్యం అస్తవ్యస్తం.. పర్యవేక్షణ మరిచిన యంత్రాంగం..?
- ప్రజల ఫిర్యాదులకు స్పందన కరువైంది.. అధికారులు పట్టించుకోరా..?
- కాలనీలో సమస్యలు కళ్లముందే ఉన్నా.. క్షేత్రస్థాయి పర్యటనలు ఏవి..?
- ఆర్జికే ప్రజల గోడుకు సిఎంసి అధికారులు సమాధానం చెప్పాలన్న వారాల వినోద్..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 1: అభివృద్ధి మాటలు కోటలు దాటుతున్నా.. సూరారం రాజీవ్ గృహకల్ప కాలనీలో మాత్రం, కనీస మౌలిక వసతులు కనిపించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సాయిబాబా నగర్, 292 డివిజన్ సూరారం ఆర్జికే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారాల వినోద్ కుమార్ ఆరోపించారు.. మంగళవారం సాయిబాబా నగర్ డివిజన్ పర్యటనలో భాగంగా, ఆర్జికేలో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి సమస్యలను, అడిగి తెలుసుకున్నారు.. పాడైపోయిన రోడ్లు, నిలిచిపోయిన మురుగునీరు, పేరుకుపోయిన చెత్త తదితర సమస్యలను పరిశీలించారు.. కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వినోద్ కుమార్ పేర్కొన్నారు.. గుంతలు, దెబ్బతిన్న రహదారులతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని ఆరోపించారు..ప్రజలు నిత్యం ప్రయాణించే రోడ్ల పరిస్థితి అధికారులకు కనిపించడం లేదా..? మరమ్మతులకు ఇంకెంత కాలం..? అంటూ ఆయన ప్రశ్నించారు..

### మురుగునీటి నిల్వలతో ప్రజలకు నరకయాతన..?

ఓవైపు వర్షాకాలం, ఆపై కాలనీలో మురుగు నీటి నిర్వలు చెరువులను తలపిస్తూ, స్థానికులకు మరింత ఆందోళన కలిగిస్తోందని, తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వారాల వినోద్ అన్నారు.. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోతే, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పేర్కొన్నారు.. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారుల కు విజ్ఞప్తి చేశారు.. మురుగునీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు..



అస్తవ్యస్తంగా తయారైన రోడ్లపై సిఎంసి పర్యవేక్షణ ఏది..



చెత్త లిఫ్టింగ్ లేక, వ్యర్థాలను తింటున్న పశువులు..

### చెత్త కుప్పలే దర్శనం.. డీసి విజిట్ రద్దు..

కాలనీలో చెత్తాచెదారం పేరుకు పోవడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రజలు నివసించే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని ఆరోపించారు.. చెత్త సేకరణ జాప్యం కారణంగా, పశువులు ఆ చెత్తను తింటున్నాయని, పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాల్సిన అధికారులు, అటువైపు కన్నెత్తి చూడటంలేదని స్పష్టమవుతున్నట్టు వినోద్ కుమార్ ఆరోపించారు.. సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారా..? లేదాని ఆయన నిలదీశారు.. ఆర్జికే కాలనీ సమస్యలను పరిశీలించేందుకు కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య మంగళవారం పర్యటించాల్సి ఉందన్నారు.. అయితే స్థానికులు, నాయకులు సమస్యల పరిశీలనకు వస్తున్న అధికారుల కోసం ఎదురు చూస్తున్న స్థానికులు డీసీ రాకపోయే సరికి, నిరుత్సాహం వ్యక్తం చేశారు.. ఫోన్‌లు చేసినా ఎత్తక పోవడం, అధికారుల తీరుపై బీఆర్ఎస్ నేత వినోద్ ఫైర్ అయ్యారు.. సమస్యలు స్వయంగా తెలుసుకోవాల్సిన అధికారులు, దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు.. ఎప్పటికైనా సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అధికారులు స్వయంగా పర్యటించి తెలుసుకోవాలని వారాల వినోద్ కుమార్ కోరారు..

### ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం:వారాల వినోద్..

సూరారం రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజల సమస్యలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారాల వినోద్ కుమార్ తెలిపారు.. ప్రజల సమస్యలను రాజకీయ అంశంగా చూడకుండా తక్షణ పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు..రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి కనీస మౌలిక వసతుల కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించకపోతే..? కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తామని వారాల వినోద్ హెచ్చరించారు.



292 డివిజన్‌లో మురుగునీటి నిల్వలు, పారిశుధ్య నిర్వహణ లేమి..



సమస్యలను వారాల వినోద్‌కు చూపిస్తున్న ఆర్జికే వాసులు..

### అధికారులకు వారాల వినోద్ ప్రశ్నలు..

1. RGK కాలనీలో రోడ్లు అధ్వానంగా మారిన విషయం అధికారులకు తెలియదా..?
2. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?
3. మురుగునీరు ఎందుకు నిలిచిపోతోంది..?
4. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఏమైనా ప్రణాళిక రూపొందించారా..?
5. కాలనీలో చెత్త పేరుకుపోతుంటే పారిశుధ్య సిబ్బంది పర్యవేక్షణ ఎఏది..?
6. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలేమిటి..?
7. క్షేత్రస్థాయిలో అధికారుల తనిఖీలు ఉంటాయా.. లేవా..?
8. ప్రజా సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యటనలు ఎందుకు జరగడం లేదు..?
9. కాలనీకి పూర్తిస్థాయి మౌలిక వసతులు ఎప్పటిలోగా కల్పిస్తారని..?



# పుచ్చకాయనే కేక్‌గా కట్‌చేసిన పర్యావరణ ప్రేమికుడు



కోలా రవిందర్ ముదిరాజ్.. సామాజిక వేత్త పర్యావరణ ప్రేమికుడు..

**వినూత్న రీతిలో సామాజిక వేత్త రవిందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..**

**ప్లాస్టిక్ వాడొద్దు.. విస్తరాకులు, చేతి సంచులు వాడాలని ప్రజలకు సందేశం..**



ప్లాస్టిక్ నిషేదించాలని మహిళలతో ప్రమాణం చేయిస్తున్న రవిందర్ ముదిరాజ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు వినూత్నంగా, పర్యావరణహితంగా నిర్వహించారు. సాధారణంగా కేక్ కట్‌చేసే సంప్రదాయానికి భిన్నంగా సహజసిద్ధంగా పండిన పుచ్చకాయను కేక్‌లా కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా చేతి సంచులను అందజేశారు.. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతో మార్కెట్‌కు వెళ్లినప్పుడు చేతి సంచులు వెంట తీసుకెళ్తాం.. ప్లాస్టిక్ కవర్లను వినియోగించమని, అంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు.. ఈ సందర్భంగా పలువురు మహిళలు పర్యావరణ హితమైన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న మార్పులతో పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావచ్చన్నారు. చేతి సంచుల వినియోగం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడంతో పాటు రైతులు పండించే సహజ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు..

- ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలకు పర్యావరణ ప్రేమికుడు రవీందర్ సందేశం..
- కేక్‌కు బదులు పుచ్చకాయ.. రైతు పంటకు ప్రోత్సాహం, ఆరోగ్యానికి మేలు..!
- ప్లాస్టిక్ కవర్లకు 'నో' చెప్పి.. చేతి సంచుల వినియోగంపై మహిళలతో ప్రతిజ్ఞ..
- డ్రైనేజీల్లో టన్నుల కొద్దీ ప్లాస్టిక్.. నగర ప్రజల ప్రాణాల ముంపునకు ఇదీ ఓ కారణం..
- ప్రతి ఇంట్లో చేతి సంచి ఉండాలి.. ప్లాస్టిక్ నియంత్రణ మన నుంచే ప్రారంభం కావాలి..
- అధికారులు--ప్రజల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్‌కు మహమ్మారికి అడ్డుకట్ట..
- భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం ఇవ్వాలి.. లేదంటే ద్రోహం చేసినట్టే..!



ప్లాస్టిక్ నియంత్రించాలని చేతి సంచుల పంపిణి..

## డ్రైనేజీలో టన్నుల కొద్ది ప్లాస్టిక్ వ్యర్థాలు..

ఇటీవల హైదరాబాద్‌లో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న సమయంలో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడటం ఆందోళన కలిగించే విషయమని రవిందర్ ముదిరాజ్ అన్నారు.. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా డ్రైనేజీలు, నాలాలు మూసుకుపోయి వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పలు ప్రాంతాల్లో నీటిముంపు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.. ప్లాస్టిక్‌ను మనం పారేసిన చోటనే ఆగిపోదని, చివరకు మనకే సమస్యగా మారుతుందని అన్నారు.. పర్యావరణాన్ని కాపాడకపోతే భావితరాలకు మనమే అన్యాయం చేసిన వారమవుతామని రవీందర్ ముదిరాజ్ అన్నారు.. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులు, యువత, ఉపాధ్యాయులు ముందుకు రావాలని ఆయన కోరారు..వారాంతపు సంతలు, అంగళ్లలో, బస్తీల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించేలా వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకు పరిమితం చేయకుండా "పర్యావరణ పరిరక్షణకు ఒక సందేశంగా" నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. పుట్టినరోజు వేడుకల సందర్భంగా పుచ్చకాయను కేక్‌గా వినియోగించడం, చేతి సంచుల పంపిణీ, ప్లాస్టిక్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది..



## పర్యావరణ పరిరక్షణే.. ప్రజల ఆరోగ్యానికి రక్షణ:రవిందర్..

సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్, తన జన్మదిన వేడుకల సందర్భంగా పలు అంశాలపై సందేశాన్ని ఇచ్చారు.. సాధ్యమైనంత వరకు పర్యావరణాన్ని కాపాడేందుకు తన వాహనంలో, ఎప్పుడూ రెండు చేతి సంచులు, ఒక ప్లేట్, ఒక గ్లాసు ఉంచుకుంటానని, అవసరమైనప్పుడు వాటినే వినియోగిస్తానని తెలిపారు.. ప్రజలకు అలవాటుగా మారిన ప్లాస్టిక్ కవర్‌ల వినియోగాన్ని, నియంత్రించడం కూడా పర్యావరణ పరిరక్షణలో భాగమేనని, రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.. ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు ప్రజలు కూడా సహకరిస్తే ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని గణనీయంగా నియంత్రించవచ్చన్నారు..

పుట్టిన రోజు సందర్భంగా లేక్‌కు బదులు పుచ్చకాయను కట్‌చేసి సంబరాలు..



# ఈ సారైనా కేసీఆర్ వస్తారా...

**హైదరాబాద్ సెప్టెంబర్ 1, పెన్ పవర్:** తెలంగాణ శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు శాసనసభకార్యదర్శి అధికారికంగా సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పీకర్ ఆదేశించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఈ సమావేశాలకుహాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ విసిరినప్పటికీ, కేసీఆర్ వచ్చే అవకాశం లేకపోవడంతో బీఆర్ఎస్ పోరాట భారాన్ని కేటీఆర్, హరీష్ రావు తమ భుజస్కంధాలపై వేసుకొని సభలోప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ సారి అసెంబ్లీ వేదికగా ప్రధానంగా ప్రజా సమస్యలు, గ్యారంటీల అమలుపై రసాభాస జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దివ్యాంగులు,వృద్ధుల పెన్షన్ల పెంపు , బకాయిల చెల్లింపు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, రైతు భరోసా నిధులు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. దీనికితోడు వివాదాస్పదంగా మారిన సెక్షన్ 22–ూ భూముల వ్యవహారం, భూసేకరణ అంశాలను సభలో అస్త్రాలుగా మలుచుకోవడానికి విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. మరోవైపు, ప్రతిపక్షాల విమర్శలనుసమర్థవంతంగా తిప్పికొట్టేందుకు అధికార కాంగ్రెస్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని లోపాలు, కృష్ణా–గోదావరి జలాల వివాదాలు , భూ కేటాయింపులపై ప్రతిపక్షాన్నికౌంటర్ చేసేందుకు మంత్రులు సమాధానాలు సిద్ధం చేసుకుంటున్నారు. అన్నింటికీ మించి, చట్టసభల్లో యువతకు ప్రాతినిధ్యం పెంచేందుకు వీలుగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్రాన్ని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి సభలో ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. సభ ప్రారంభమైన తొలి రోజే జరిగేబిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ సెషన్ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై స్పష్టత రానుంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని సభలో గళమెత్తాలని కేటీఆర్, హరీష్ రావు బృందంభావిస్తుండగా, తమ రెండేళ్ల పాలనా విజయాలు , సంక్షేమ కార్యక్రమాలను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, 1000ఎకరాల్లో కేసీఆర్, 100 ఎకరాల్లో కేటీఆర్, జన్వాడలో 50 ఎకరాల్లో కవిత ఫామ్‌హౌస్ కట్టుకున్నారని ఆరోపించారు. అంబర్‌పేటలో పదెకరాల్లో నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నామని



ప్రకటించారు. ఆక్రమణలకు గురైన బతుకమ్మ కుంటను పునరుద్ధరించామని, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసమే హైడ్రాను తీసుకువచ్చామని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవం అయిన రేషన్ కార్డుఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా..? అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా విస్మరించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రతిపక్ష హోదాలో ఆయన భద్రత, వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నప్పటికీ, కేసీఆర్ 1000 రోజులుగా అసెంబ్లీకి గానీ, ప్రజల్లోకి గానీ రాకుండా ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని అన్నారు. ప్రజల సొమ్ముతో కోటిరూపాయల పైగా జీతం, సదుపాయాలు పొందుతూ ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పదేళ్ల బీఆర్ఎస్ పాలన వర్సెస్ 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రత్యక్ష చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణనురూ.8.11 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిందన్నారు. 5.5 లక్షల మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి ప్రతినెలా 1వ తేదీన లేదా 5వ తేదీకల్లా క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రిటైర్మెంట్ బకాయిల కింద రూ.6,000 కోట్లు విడుదల చేశామని, ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామని తెలిపారు. తమ 1000రోజుల ప్రజా పాలనలో 72,000 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశాం. స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను స్థాపించామని చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.20,617 కోట్ల రైతు రుణమాఫీ సహా వ్యవసాయ రంగానికి రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. తమ 1000 రోజుల సంక్షేమ పాలనలో పేదలు, దళితులు, బీసీలకు పెద్దపీట వేశామని సీఎం ఉద్ఘాటించారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహంతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న, నెక్లెస్ రోడ్డులో జ్యోతిబా పూలే విగ్రహాలను ప్రతిష్టించామని గుర్తుచేశారు. సామాజిక న్యాయంలో భాగంగా 1000 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడమే కాకుండా, 1931 తర్వాత దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీసీ కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసి కేంద్రానికి సవాల్ విసిరామని తెలిపారు. రాజకీయ పదవుల్లో బలహీన వర్గాల నాయకులకు, ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించామని పేర్కొంటూ.. మహేష్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లను మంత్రులుగా, అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీగా నియమించామని ప్రస్తావించారు.

# మూడేళ్లైనా పదవులు ఊసేది

**హైదరాబాద్ సెప్టెంబర్ 1, పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా, ప్రభుత్వంలో భాగస్వామ్యం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ద్వితీయ శ్రేణి నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఆశించిన ఫలితం దక్కడం లేదు. కార్పొరేషన్ ఛైర్మన్లు, మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ సంస్థలు, దేవాలయ ట్రస్ట్ బోర్డులు, డీసీసీబీలు, పీఏసీఎస్ వంటి వందలాది నామినేటెడ్ పోస్టులు నేటికీ అరకొరగానే భర్తీ కావడం లేదా పెండింగ్‌లోనే పడి ఉండటం గులాబీ శ్రేణులను ఓడించి హస్తం జెండాను ఎగురవేసిన కేడర్‌ను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అంతర్గత విభేదాలకు తోడు సొంత కేడర్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల కాంగ్రెస్‌లోనిరసన జ్వాలలు క్రమంగా రగులుతున్నాయి. గాంధీభవన్‌లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి నిర్ణయాల అమలులో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ 70% కంటే ఎక్కువ నామినేటెడ్ పోస్టులను పార్టీ కోసం కష్టపడిన పాత కార్యకర్తలకే కేటాయిస్తామని స్పష్టంచేస్తున్నప్పటికీ, ఎమ్మెల్యేలు మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జుల నుంచి సిఫార్సుల జాబితాలు సకాలంలో రాకపోవడమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని పార్టీ వర్గాల మాట. ప్రభుత్వం సాధించిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన కేడర్.. పదవుల విషయం లో అలసత్వంతో తీవ్ర నిరాశలో కూరుకుపోతు న్నారు. నియోజకవర్గాల్లో ముఠా రాజకీయాలు ఉన్నాయి. ఉన్నది ఒక్క పోస్టు, ఆశావహులు పదుల సంఖ్యలో ఉంటున్నారు. ఏ ఒక్కరి పేరు సిఫారసు చేసినా మిగిలిన వర్గాలు తమకు వ్యతిరేకంగా మారతాయనే భయంతో చాలామంది



ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు జాబితాలను పంపకుండా వాయిదా వేస్తున్నారు. గడిచిన మూడేళ్లలో బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన చేరికల నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, విపక్షంలో ఉన్నప్పుడు కేసులు ఎదుర్కొని పోరాడిన పాత కాంగ్రెస్ కేడర్ తీవ్ర అన్యాయానికి గురవుతోందనే భావన బలంగా నాటుకుపోతోంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు, స్థానిక సీనియర్ నేతలు, డీసీసీ అధ్యక్షుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఉమ్మడి జిల్లాల వారీగా ఇచ్చే పేర్లలో కూడా అధిష్ఠానం వద్ద తీవ్ర పోటీ నెలకొంటోంది. విపక్షాల్లో ఉన్నప్పుడు వీధిపోరాటాలు చేసి పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలకు అధికారం దక్కిన మూడేళ్లకి కూడా గుర్తింపు లభించకపోవడం వల్ల గ్రామ, మండల స్థాయిలో కేడర్ పూర్తిగా సైలెంట్ అయిపోతోంది. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రభుత్వ పథకాల ప్రచారం లేదా రాజకీయ ప్రత్యర్థులపై ఎదురుదాడిచేయడంలో గతంలో ఉన్న ఉత్సాహం ఇప్పుడు కార్యకర్తల్లో కనిపించడం లేదు. ప్రభుత్వం సాధించిన విజయాల కంటే అంతర్గత పంచాయితీలే ఎక్కువగా వార్తల్లో నిలవడం పార్టీ ఇమేజ్‌ను కూడా మసకబారుస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం , టీపీసీసీ నాయకత్వం ఇకనైనా రాజకీయ భయాలను పక్కనబెట్టి నామినేటెడ్ పోస్టుల భర్తీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సి ఉందని క్యాడర్ అంటున్నారు. ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గకుండా, కష్టపడ్డ నిజమైన కార్యకర్తలకు పదవులు కట్టబెడితే తప్ప కాంగ్రెస్ శ్రేణుల్లో పూర్వ వైభవం , రాజకీయ ఉత్సాహం తిరిగొచ్చే అవకాశం కనిపించడం లేదని చెబుతున్నారు.

# హిజ్రాలు దందా మాములుగా లేదుగా...

**రంగారెడ్డి, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** గతంలో రైళ్లలో మాత్రమే హిజ్రాలు కనిపించేవారు. ప్రయాణికులనుంచి డబ్బులు వసూలు చేసేవారు. డబ్బులు ఇవ్వకపోతే వీరంగం సృష్టించేవారు. హిజ్రాల తాకిడి పెరిగిపోవడంతో రైల్వే శాఖ అధికారులకుప్రయాణికులు ఫిర్యాదు చేశారు.. రైల్వే శాఖ ఎంతగా కట్టడి చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.రైళ్లను దాటి ఇప్పుడు హిజ్రాలు ఏకంగా గ్రామాల మీద పడుతున్నారు. పెళ్లిళు లేదా ఏదైనా వేడుకలు చేసుకుంటే అక్కడికి వచ్చి వీరంగం సృష్టిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ఇంకా రాయడానికి వీలైన దుర్మార్గమైనచేష్టలకు పాల్పడుతున్నారు. హిజ్రాల వ్యవహార శైలి వల్ల ఇబ్బంది పడ్డవారు పోలీసులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఆ హిజ్రాలను గుర్తించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఆయనప్పటికీహిజ్రాల వ్యవహార శైలి మారిపోవడం లేదు. పైగా ఆశీర్వాదం పేరుతో హిజ్రాలు శుభకార్యాలు జరిగే చోటుకు వస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే వీరంగం సృష్టిస్తున్నారు.తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఓ ప్రాంతంలో ఓ కుటుంబానికి చెందినవారు వివాహం నిర్వహిస్తున్నారు. ఆ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. వేడుక జరిగే ఫంక్షన్ హాల్ వద్దకు హిజ్రాలు వచ్చారు. డబ్బులు డిమాండ్ చేశారు.ఏకంగా 50,000 ఇవ్వాలని కోరారు. దానికి ఆ వివాహం జరిగే కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా ఫంక్షన్ హాల్ తలుపు వద్ద కూర్చున్నారు. చివరికి 20000 ఇస్తామని చెబితే హిజ్రాలు ఊరుకోలేదు.బూతులతో రెచ్చిపోయారు. అంతేకాదు మరో 10 మందిని పిలిపించుకొని హంగామా సృష్టించారు. చివరికి 35000 తీసుకొని వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని హైదరాబాద్ నగరానికి చెందిన ఒక వ్యక్తి సోషల్ మీడియా వేదికగా బయటపెట్టాడు."హిజ్రాల దూకుడుకు అడ్డుకట్ట వేసే మార్గం లేదా. తెలంగాణ పోలీసులు వారిని ఏమీ చేయలేరా. ఈ స్థాయిలో ధర్నానికి పాల్పడుతుంటే ఏం చేయాలి.. శుభకార్యాలుజరిపే ఇండ్ల మీద పడుతున్నారు. బూతులతో రెచ్చిపోతున్నారు. డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేసేందుకు కూడా వెనుకాడటం లేదు. ఇటువంటివారిని ఎలా అడ్డుకోవాలి.. ఎలాంటి చర్యలు చేపడితేఎటువంటి వారు ఇండ్ల మీదికి రారు.. పోలీసులు ఏమైనా పరిష్కార మార్గం చూపిస్తారా.. ఇటువంటివారు వస్తారేమోనని భయంతో పెళ్లి వేడుకలు కూడా జరుపుకోవడం కష్టంగా ఉందని" ఆ వ్యక్తి వాపోయాడు. మరి హిజ్రాల దూకుడు ఎలా అడ్డుకట్ట వెయ్యాలో తెలంగాణ పోలీసులే ఒక నిర్ణయం తీసుకోవాలని సోషల్ మీడియాలో విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

# 22ఏపై వాస్తవాలేంటో అసెంబ్లీలో చెబుతాం

**సర్వేకు ముందుకు రాకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తాం**

'హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు జాబితాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎసైన్డ్ తదితర ప్రభుత్వ భూముల్లో నివాసాలు కట్టుకుని ఏళ్లు గడుస్తున్న వారి వివరాలు వెలుగు చూశాయి. దరఖాస్తులు వచ్చిన మేరకు తొలగించాం. అయినప్పటికీ ప్రతిపక్ష నాయకులు పదేపదే విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న జాబితానే అధికారులు అప్‌లోడ్ చేశారు. అటవీభూములు, ఎసైన్డ్, వక్ఫ్, ఎండోమెంట్ తదితర భూములను కలిపి 1.24 కోట్ల ఎకరాలుగా చెబుతున్నారు. వాటిలో అటవీ భూములే సగం ఉన్నాయి. ప్రభుత్వ భూముల నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసినందుకే నలుగురు సబ్ రిజిస్ట్రార్లపై చర్యలు తీసుకున్నాం. సమగ్ర సర్వేతోనే భూసమస్యలు తొలగిపోతాయనే ఉద్దేశంతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థ తీసుకొచ్చాం. ప్రతిపక్షాల మాటలు విని లైసెన్స్‌డ్ సర్వేయర్లు కొన్నిచోట్ల సర్వేకు రామంటున్నారు. ఈ నెల 10 వరకు చూస్తాం. రాకుంటే వారి లైసెన్సులు రద్దు చేస్తాం.

ఇందిరమ్మ ఇళ్లకు తీవ్ర ఒత్తిడి: ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతోంది. అర్హులకు మాత్రమే ఇళ్లు ఇస్తామని చెబుతున్నాం. హైదరాబాద్‌లో విలువైన భూముల్లో పేదలకు టవర్ల ద్వారా ఇళ్లు కట్టి ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచన. దీనిపైనా కొందరు ఆరోపణలు చేస్తున్నారు. టవర్ల నిర్మాణాల ద్వారా ఆయా కుటుంబాల్లో వచ్చే సంతోషమే ప్రతిపక్షాల ఆరోపణలకు జవాబు' అని మంత్రి పేర్కొన్నారు.

## కేసీఆర్ పేరు వింటేనే రేవంత్ రెడ్డి వణికిపోతున్నారు

-3 పేజి తరువాయి

తలెత్తుతున్నా, ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టి అవినీతి సొమ్మును లెక్కించుకోవడంలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ప్రతిరోజూ కేసీఆర్‌ను గుర్తుచేసుకోవడంలో రేవంత్ రెడ్డే ప్రథమ స్థానంలో ఉంటారని ఎద్దేవా చేసిన ఆయన... "కేసీఆర్‌ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం నీకుందా?" అని రేవంత్‌ను ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నదీ జలాలు తరలిపోతుంటే అడ్డుకోలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు, అవినీతికి నిదర్శనమని మండిపడ్డారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సీఎం ద్రోహం చేయడం వల్ల మళ్లీ అక్కడ వలసలు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, వ్యవసాయ సంక్షోభంపై రేపు బీఆర్ఎస్ పోరుబాట ప్రారంభించనుందని ప్రకటించారు. ఇందులో భాగంగా మిర్యాలగూడలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో భారీ రైతు సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మిర్యాలగూడ రైతు సభను నిర్వహించి తీరుతామని, రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోంది: తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్ పెన్ పవర్**తెలంగాణలోని లక్షలాది మంది విద్యార్థుల ఉన్నత చదువులను, వారి భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులు, విద్యార్థులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తలసానిని కలిసి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశంతో నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని... ఆ తర్వాత కేసీఆర్ హయాంలో కూడా సకాలంలో నిధులు విడుదల చేశారని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏకంగా రూ. 11,000 కోట్ల బకాయిలను పెండింగ్‌లో పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కోర్సులు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ అండగా ఉంటుందని తలసాని హామీ ఇచ్చారు. నీట్ పేపర్ లీకేజీపై 'జెన్ జీ' యువత జరిపిన నిరసనలతో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా దిగొచ్చిందో, అదే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విద్యార్థులు గట్టి పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అద్దెకు ఇళ్లు ఎలా...

**హైదరాబాద్ సెప్టెంబర్ 1, పెన్ పవర్:** భాగ్యనగరంలో సొంతింటి కల మాట దేవుడెరుగు, ఉన్న ఊరిలో నివాసముండటానికి ఇల్లు అద్దెకు దొరకడమే ఒక గగనసౌధంగా మారింది. గడిచిన ఏడాది కాలంలో హైదరాబాద్ మహానగర పరిధిలో అద్దెల మార్కెట్ ఊహించని రీతిలో పుంజుకుంది. ఐటీ , సాఫ్ట్‌వేర్ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాకుండా, హైదరాబాద్‌కు కొత్త జీసీసీలు తరలి వస్తుండటంతో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది అపార్ట్‌మెంట్లు, విల్లాలకు డిమాండ్‌ను విపరీతంగా పెంచేసి, అద్దెల రేట్లను ఆకాశానికి ఎత్తేసింది. గ్రేటర్ పరిధిలో ముఖ్యంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్, నానక్‌రాంగూడ ప్రాంతాలలో అద్దెల భారం మరీ తీవ్రంగా ఉంది. గతంలో 25,000 నుంచి 30,000 మధ్య లభించే 2బీహెచ్‌కే ఫ్లాట్లు ఇప్పుడు ఏకంగా 40,000 దాటేశాయి. అలాగే ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో 3బీహెచ్‌కే ఫ్లాట్ల అద్దె నెలకు 60,000 నుంచి ప్రారంభమై లక్ష రూపాయల పైచిలుకు పలుకుతోంది. ఐటీ కారిడార్‌కి సమీపంలో ఉంటే ప్రయాణ సమయం తగ్గుతుందనే ఉద్దేశంతో ఉద్యోగులు ఎంత మొత్తమైనా వెచ్చించేందుకు సిద్ధపడుతుండటంతో యజమానులు సైతం అడ్డగోలుగా అద్దెలు పెంచేస్తున్నారు. ఈ అద్దెల సెగ కేవలం ప్రధాన ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, మెట్రో కనెక్టివిటీ ఉన్న మిగతా ప్రాంతాలకూ వేగంగా విస్తరించింది. మియాపూర్, కూకట్‌పల్లి, మణికొండ, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో కూడా అద్దెలు 15 నుంచి 25 శాతం వరకు పెరిగాయి. దీనికితోడు ఓనర్లు డిమాండ్ చేసే సెక్యూరిటీ డిపాజిట్లు కూడా సాధారణ మధ్యతరగతి జేబులకు చిల్లులు పొడుస్తున్నాయి. కొన్ని చోట్ల 6 నెలల నుండి 12 నెలల అద్దెను ముందస్తు డిపాజిట్‌గా అడగడం నివాసితులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ ఆకాశాన్నంటిన అద్దెల భారాన్ని తట్టుకోలేక చాలామంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, చిన్న ఉద్యోగులు ఫ్లాట్ షేరింగ్ లేకపోతే , శివార్లలోకి మారేందుకు మొగ్గు చూపుతున్నారు. కమ్యూట్ సమయం ఎక్కువైనా సరే, బడ్జెట్‌కు అందుబాటులో ఉండే శంషాబాద్, పటాన్‌చెరు, కొంపల్లి వంటి ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో ఇళ్లను అద్దెకు తీసుకుంటున్నారు.

ప్రభుత్వం రీజనబుల్ ప్రైస్‌తో హౌసింగ్ సప్లైని పెంచడమో లేక అద్దెల నియంత్రణపై ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావడమో చేయకపోతే, హైదరాబాద్ సాధారణ నివాసితులపై ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి
## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరుతూ గార్ల మండల విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా
టీఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బి. వీరునాయక్, మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన సీపీఎస్ విధానం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భద్రతలేని భవిష్యత్తును మిగుల్చుతుందని అన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టీపీఎటీఎఫ్ మండల అధ్యక్షుడు పాపావత్ యాదగిరినాయక్, రెవెన్యూ సంఘం డీటీ శ్రీరాం నాయక్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు మాలోత్ శివనాయక్ మాచర్ల సుందర్‌కుమార్, జి. బాలాజీనాయక్, వీరునాయక్, సురేందర్‌రెడ్డి, జబ్బ వీరస్వామి, కబ్బాకుల వెంకన్న, వెంకట్‌రెడ్డి, పీఈటీ శ్రీను, రజిత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## డీజేల హోరుతో ప్రజలకు ఇబ్బందులు




**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**పండుగలు, వివాహాలు, ఊరేగింపులు, ఇతర శుభకార్యాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న డీజేల మోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిమితికి మించి శబ్దాన్ని పెంచి డీజేలు నిర్వహిస్తుండటంతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లోనూ డీజేలను భారీ శబ్దంతో నిర్వహించడం వల్ల ప్రశాంతతకు భంగం కలుగుతోందని పలువురు
పేర్కొంటున్నారు.సాధారణంగా 70 నుండి 85 డెసిబెల్స్ వరకు ఉండే ధ్వని మానవ చెవులకు సురక్షితం కాగా, ప్రస్తుతం వాడుతున్న భారీ డీజే సౌండ్ సిస్టమ్స్ 100 నుండి 150 డెసిబెల్స్ వరకు ధ్వనిని విడుదల చేస్తున్నాయి. దీనివల్ల చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుముఖ్యంగా నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, పాఠశాలల సమీపంలో అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ధ్వని తరంగాలు 70 నుంచి 85 డేసి బెల్స్ వరకు ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని నివేదికలు చెప్తున్నా డీజే నిర్వాహకులు బేకాతరు చేస్తూ అధిక ధ్వని పెంచడంతో ధ్వని కాలుష్యం ఏర్పడి గుండెపోటు బ్రెయిన్ టోకు వచ్చే ప్రమాదాలు ఉన్నాయి. డీజే నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నిర్ణీత సమయాల్లోనే కార్యక్రమాలు నిర్వహించాలని, అధిక శబ్దంతో ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని స్థానికులు సూచిస్తున్నారు. డీజే నిర్వాహకులకు అవగాహన కల్పిస్తూ కట్టడి చేయాలని నిబంధనలు ఉల్లంఘించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాహుల్‌పై ఎఫ్ఐఆర్.. కాంగ్రెస్ ఫైర్



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం వరంగల్ క్రాస్ రోడ్ సెంటర్‌లో భారీ నిరసన చేపట్టారు. ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు భాణోతు కిషోర్‌నాయక్, ఖమ్మం రూరల్ అధ్యక్షుడు తోట వీరభద్రం అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఫోక్ డాన్సర్ ఈశ్వర్ సాయి



**హైదరాబాద్: పెన్ పవర్:** ఫోక్ డాన్సర్ ఈశ్వర్ సాయి కోసం రెండు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. గత నెల 22న నార్సింగి పోలీసులకు మాధురి రాథోడ్ పిర్యాదు చేసింది. మాధురి రాథోడ్ ఫిర్యాదు పై 69 BNS ఆక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసారు. పెళ్లి పేరుతో శారీరకంగా వాడుకుని మోసం చేశాడంటూ మాధురి రాథోడ్ ఫిర్యాదు చేసింది.

## గణేష్ ఉత్సవాలపై మంత్రి పొన్నం సమీక్షా సమావేశం



**హైదరాబాద్ పెన్ పవర్,**
గణేష్ ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు.జ ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, డీజీపీ సీవీ ఆనంద్, పోలీస్ కమిషనర్లు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కలెక్టర్లు, జీహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.
హైదరాబాద్లో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు భద్రత, ట్రాఫిక్, శానిటేషన్, నిమజ్జన ఏర్పాట్లు,భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు ,మండపాల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పాములకు ఆవాసం.. దోమలకు నిలయం!



స్థానికురాలు అస్మత్



ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి చెట్లు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**గార్ల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ బజార్ లోని కాలి స్థలంలో పెరిగిన పిచ్చి చెట్లు, దట్టమైన పొదలతో ఓ కుటుంబానికి కంటిమీద కునుకులేకుండా పోయింది. చెట్ల మధ్య దోమలు, పాములు, విషపురుగులు సంచరిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. దట్టంగా పెరిగిన పిచ్చి చెట్లలో పాములు విష పురుగుల సంచారంతో ఈ పరిస్థితి స్థానికులకు కూడా ఇబ్బందికరంగా మారింది. స్థానికురాలు అస్మత్ మాట్లాడుతూ
ఇంటి పక్కనే పిచ్చి చెట్లు, పొదలు దట్టంగా పెరిగి ఉండటంతో ఆ ప్రాంతం దోమలకు ఆవాసంగా మారిందని సాయంత్రం అయితే దోమల బెడద మరింత తీవ్రంగా ఉంటోందని మరోవైపు పొదల్లో పాములు, విషపురుగులు సంచరిస్తుండటంతో రాత్రివేళల్లో ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నామనివాపోతున్నారు. స్థలం యజమానులు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సి ఉన్నప్పటికీ పిచ్చి చెట్లు తొలగించకపోవడంతో సమస్య మరింత
తీవ్రమవుతోందని . దోమల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పాముల సంచారంతో ప్రాణహాని జరిగే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి మా ఇంటి పక్కన పెరిగిన పిచ్చి చెట్లు, పొదలను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రం చేయాలని దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడంతో పాటు పాములు, విషపురుగుల బెడదను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర నిధులు ఖర్చు చేయలేని స్థితిలో ఎంపీలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 1, పెన్ పవర్:** ప్రజలు ఓటు వేసి గెలిపించారు. బ్రహ్మాండమైన మెజారిటీ అందించారు. మా కోసం పని చేయండి అని విన్నవించారు. కానీ గెలిచిన ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు.. ప్రజలు పరోక్షంగా చెప్పిన మాటలను పక్కనపెట్టి.. తమకు కావలసిన పనులు చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 23 మంది పార్లమెంట్, రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. వీరికి గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఎంపీ లాడ్స్ కింద394.8 కోట్లు నిధులు లభించాయి. వీటిని వివిధ పనుల కోసం ఉపయోగించాల్సిన ఎంపీలు.. వాటిని పక్కన పెట్టారు. ప్రజల కోసం పనికి వచ్చే పనులకు వారు ఖర్చు చేయలేకపోయారు. ఈ విషయం ఏం పవర్డ్ ఇండియన్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో బయటికి వచ్చింది.జాతీయ సగటు నిధుల వినియోగం ఏకంగా 33 శాతం ఉంటే తెలంగాణ రాష్ట్రంలో అతి కేవలం 23 శాతం మాత్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఎంపీలలో కిషన్ రెడ్డి 3.23% నిధులు వినియోగించారు. బండి సంజయ్ 38%.. అరవింద్ 56%.. బలరాం నాయక్ 49 శాతం.. వద్దిరాజు 45%, రాజేందర్ 10.6%, అసదుద్దీన్ 7.6%, రేణుక చౌదరి 2.8%, పార్థసారథి 2.43% నిధులు మాత్రమే ఖర్చు చేశారు. ఆరుగురు ఎంపీలు కేవలం పది శాతం లోపు మాత్రమే నిధులు ఖర్చు చేయడం విశేషం.చాలామంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు జరగడం లేదు. కొన్ని ప్రాంతాలు అయితే సరిగా రోడ్లు కూడా లేవు. వర్షాలు వస్తే రోడ్లమీద మురికినీరు ప్రవహిస్తూ ఉంటుంది.. ఎంపీ నిధులతో రోడ్లు నిర్మించవచ్చు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయవచ్చు. పారిశుధ్యం మెరుగుపరచవచ్చు. ఇంకా అనేక రకాల పనులు చేయవచ్చు. కానీ ఇవేవీ చేయడం లేదు. ఎంపీలు నిధులను ఖర్చు చేయడం లేదు. దీంతో అభివృద్ధి అనేది ఆగిపోతుంది. ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ఎన్నడూ కూడాఎంపీల నిధులలో కోత విధించలేదు. ఇప్పుడు దండిగా నిధులు విడుదల చేస్తోంది. అయినప్పటికీ ఎంపీలు వాటిని ఖర్చు చేయడంలో విఫలమవుతున్నారు. వాస్తవానికి ఈ నిధులతో ఇంకా అనేక రకాలఅభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది . కానీ మన ఎంపీలు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా చోద్యం చూస్తున్నారు

# ఢిల్లీకి చేరిన నేతల పంచాయితీ

**హైదరాబాద్ సెప్టెంబర్ 1, పెన్ పవర్:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. అధికార పార్టీలో అంతర్గత రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. అటు పరిపాలనలో దూకుడు పెంచడం,ఇటు పార్టీలో పెరుగుతున్న అసంతృప్తులు, వివాదాలకు చెక్ పెట్టే లక్ష్యంతో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో టీపీసీసీక్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఇప్పటికే ఏఐసీసీ గడప తొక్కింది. దీనికితోడు కేబినెట్ ప్రక్షాళనపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగం సిద్ధం చేసింది.ఈ క్రమంలోనే సెప్టెంబరు 3నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌లను ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. విదేశీ పర్యటన ముగించుకుని సెప్టెంబరు 1నఢిల్లీ చేరుకోనున్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్.. పార్టీ అగ్రనేతలతో కలిసి ఈ అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. కేవలం కొండా సురేఖ వ్యవహారానికే పరిమితం కాకుండా, మొత్తంగా ప్రభుత్వం-పార్టీ సమన్వయం, కేబినెట్ మార్పుచేర్పులపైనే ఈ భేటీ ప్రధానంగా సాగనుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రఅసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. "రాత్రింబవళ్లూ కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాం. గౌరవించి మంత్రి పదవులు ఇస్తే.. ఇంట్లో ఉండే పిల్లలతో ఇష్టం వచ్చినట్లు తిట్టిస్తారా? దేనికైనా హద్దుఉంటుంది కదా!" అంటూ సీఎం తన సన్నిహితుల వద్ద ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేయడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. రాఖీ పండుగ మరుసటి రోజే సీఎం ఈ రీతిలో స్పందించడం పార్టీ వర్గాల్లోపెను ప్రకంపనలు సృష్టిస్తోంది. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్న సంకేతాన్ని ఇచ్చేందుకు అధిష్ఠానం సైతం కఠిన నిర్ణయాల దిశగానే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.ఒకవేళకొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే, ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనే దానిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కేబినెట్‌లోకితీసుకుంటారనే ప్రచారం బలంగా సాగుతోంది. అదే జరిగితే, పీసీసీ పగ్గాలను బీసీ లేదా ఎస్టీ వర్గానికి చెందిన నేతకు అప్పగించే దిశగా చర్చలు నడుస్తున్నాయి. అలాగే, పనితీరు సరిగా లేని మరో మంత్రిని
కూడా తొలగించే అవకాశాలున్నాయని, పలువురు మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని సమాచారం.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు ఈ పరిణామాలకుమరింత ఆజ్యం పోశాయి. "రెండున్నరేళ్లు పూర్తయిన తరుణంలో కేబినెట్‌లో మార్పులు, షిఫ్టింగ్‌లు సహజం. గ్రూపు తగాదాలు తగ్గించుకోవాలి, పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం తప్పదు"అని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాలనలో ఆటంకాలు సృష్టించవద్దని గుత్తా చెప్పడం ప్రభుత్వంలో నాయకత్వ బలాన్ని పెంచే దిశగా వ్యూహాత్మక సంకేతంగాకనిపిస్తోంది.మొత్తంగా చూస్తే.. సెప్టెంబరు 3న ఢిల్లీలో జరగబోయే కీలక భేటీ తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ భవితవ్యాన్ని, ప్రభుత్వ రూపురేఖలను సమూలంగా మార్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది కేవలం క్రమశిక్షణా చర్యగా మిగులుతుందా లేక సమగ్ర కేబినెట్ ప్రక్షాళన దిశగా సాగుతుందా అన్నది వేచి చూడాలి.

# రోల్ మోడల్ నియోజకవర్గం మంగళగిరి

**గుంటూరు, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం రూపురేఖలు వేగంగా మారిపోతున్నాయి. ప్రభుత్వ నిధులతో పాటు భారీగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ విధానాలను అనుసంధానిస్తూ వేల కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక బిజినెస్ సెంటర్లు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక హబ్, అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, మోడల్ రైతుబజార్లు, విశాలమైన రహదారుల నిర్మాణం వంటి ప్రాజెక్టులతో మంగళగిరిని ఒక రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమే అయినప్పటికీ, ఇదే తరహా ప్రాధాన్యత, నిధుల ప్రవాహం రాష్ట్రంలోని మిగిలిన 174 నియోజకవర్గాలకు ఎందుకు లభించడం లేదనే ప్రశ్న రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద ఎత్తున వ్యక్తమవుతోంది. భారతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రులు, శక్తివంతమైన మంత్రులు, కీలక నేతలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలకు ఎక్కువ నిధులు తరలడం కొత్తేమీ కాదు. గతంలో కుప్పం, పులివెందుల, గజ్వేల్ వంటి నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి దీనికి నిదర్శనం. అయితే, ప్రభుత్వ అధికారిక బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పుడు, ఒకే నియోజకవర్గానికి ప్రాధాన్యత పెరిగితే సహజంగానే ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి మందగిస్తుందనే ఆందోళన స్థానిక శాసనసభ్యుల్లోనూ, ప్రజల్లోనూ వ్యక్తమవుతుంది. సమాన వికేంద్రీకరణ జరగకపోవడం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగే ప్రమాదం ఉందిమంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధికి కేవలం ప్రభుత్వ బడ్జెట్ ఒక్కటే కారణం కాదు. నారా లోకేష్ తనకున్న ఐటి మంత్రి హోదా, కార్పొరేట్ సంస్థలతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించి భారీగా సిఎస్ఆర్ నిధులను, పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నారు. పీఫోర్ మోడల్ ద్వారా ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారు. అయితే, రాష్ట్రంలోని సాధారణ ఎమ్మెల్యేలకు లేదా మంత్రులకు ఇటువంటి కార్పొరేట్ నెట్‌వర్కింగ్ లేదా పెట్టుబడులను ఆకర్షించే అవకాశం లేకపోవడం వల్ల వారు కేవలం ప్రభుత్వ గ్రాంట్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇది నియోజకవర్గాల మధ్య అభివృద్ధి వ్యత్యాసానికి ప్రధాన కారణమవుతోంది. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి లోకేష్ ఓటమి పాలైనప్పటికీ, ఆ తర్వాత నియోజకవర్గంలోనే ఉంటూ సొంత నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి 2024లో భారీ మెజారిటీతో విజయం సాధించారు. తన రాజకీయ భవిష్యత్తుకు, నాయకత్వ పటిమకు మంగళగిరిని ఒక షోకేస్ గా మార్చాలనేది ఆయన వ్యూహం. ఈ మోడల్ ద్వారా తాను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా అభివృద్ధి ప్రదాతనని నిరూపించుకోవాలని భావిస్తున్నారు. అయితే, ఇది అధికార పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలపై ప్రజా ఒత్తిడిని పెంచుతోంది. మా ఎమ్మెల్యే కూడా లోకేష్ లాగా నిధులు ఎందుకు తేలేకపోతున్నారు అనే ప్రశ్న సాధారణ ప్రజల నుంచి వస్తోంది. మంగళగిరిలో అమలు చేస్తున్న సిఎస్ఆర్, పీఫోర్ , ఇన్నోవేటివ్ ఉపాధి నమూనాలు . అయితే, ఈ మోడల్ కేవలం ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాకూడదు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక విధివిధానాన్ని రూపొందించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలలో ప్రాధాన్యత ఆధారంగా జూ= నిధులను సమంగా పంపిణీ చేసే వ్యవస్థను తీసుకురావాలి. ప్రతి జిల్లాకు లేదా నియోజకవర్గానికి పెట్టుబడులను ఆకర్షించేలా స్థానిక ఎమ్మెల్యేలకు సాంకేతిక, పాలనాపరమైన మద్దతును ప్రభుత్వం అందించినప్పుడే మంగళగిరి అభివృద్ధి మోడల్ సక్సెస్ అయినట్లు అనుకోవచ్చు.

# రాజకీయాల్లో మత చర్చ..

**విజయవాడ, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** రాజకీయాల్లో మత విశ్వాసాలు, వ్యక్తిగత నమ్మకాలు, రాజకీయ ప్రయోజనాల చుట్టూ కొత్త చర్చ మొదలైంది. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికి తనకు నచ్చిన మతాన్ని ఆచరించే హక్కు ఉంది. అదే సమయంలో రాజకీయ నాయకులకు కూడా తమ వ్యక్తిగత విశ్వాసాలను పాటించే స్వేచ్ఛ ఉంటుంది. అయితే రాజకీయ అవసరాలకు అనుగుణంగా నమ్మకాలను మార్చుకున్నట్లు కనిపించడం, పదవులు లేదా రాజకీయ ప్రాధాన్యత కోసం ఒక వర్గానికి దగ్గరగా ఉండేందుకు మతపరమైన అంశాలను ఉపయోగించుకోవడం ఇప్పుడు విమర్శలకు కారణమవుతోంది. రాజకీయ పార్టీలు సాధారణంగా ఒక విధానం, సిద్ధాంతం, ప్రజా ప్రయోజనాల ఆధారంగా పనిచేస్తాయి. నాయకులు ఆ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వారి బాధ్యత. కానీ వ్యక్తిగత విశ్వాసాలు కూడా రాజకీయ అవకాశాలకు కొలమానంగా మారితే మాత్రం సమస్య తలెత్తుతుంది. ఒక నాయకుడు తనకు నచ్చిన విధంగా ప్రార్థన చేయడం లేదా ఏ మతపరమైన కార్యక్రమానికైనా వెళ్లడం తప్పు కాదు. అది పూర్తిగా వ్యక్తిగత విషయం. కానీ రాజకీయ ప్రయోజనం కోసం మాత్రమే అలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే మాత్రం ఆ నాయకుడి నిజాయితీపై ప్రశ్నలు రావడం సహజం. ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు, రాజకీయ నేతల వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత బలం ఇస్తున్నాయి. పార్టీ అధినాయకత్వానికి దగ్గరవ్వడం, కీలక పదవులు పొందడం లేదా పార్టీలో తమ ప్రాధాన్యతను పెంచుకోవడం కోసం కొందరు నేతలు తమ వ్యక్తిగత విశ్వాసాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు నిజమా కాదా అనేది పక్కన పెడితే, రాజకీయాల్లో వ్యక్తిగత నిబద్ధత ఎంత ముఖ్యమనే ప్రశ్న మాత్రం ముందుకు వస్తోంది. ప్రజలు తమ ప్రతినిధులను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే అంచనా వేయరు. వారి మాటలు, పనితీరు, వ్యక్తిగత వైఖరి, ప్రజా సమస్యలపై స్పందించే తీరు అన్నింటినీ గమనిస్తారు. ఒక నాయకుడు తన అభిప్రాయాలను పరిస్థితులకు అనుగుణంగా తరచూ మార్చుకుంటున్నాడనే భావన కలిగితే, అతనిపై ప్రజల్లో విశ్వాసం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మతం వంటి సున్నితమైన అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతుంది. మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చడం వల్ల సమాజంలో విభజన పెరిగే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఏ నాయకుడి వ్యక్తిగత మత విశ్వాసాలపై తీర్పు చెప్పడం కూడా సరైన పద్ధతి కాదు. అసలు కొలమానం ప్రజా సేవ, మాటకు కట్టుబాటు, పారదర్శకత, ప్రజల సమస్యలపై నిబద్ధత కావాలి. పదవులు శాశ్వతం కావు. అధికారంలో ఉన్నప్పుడు లభించే గుర్తింపు కూడా ఎప్పటికీ కొనసాగదు. కానీ ప్రజల్లో ఏర్పడే విశ్వాసం మాత్రం నాయకుడి రాజకీయ ప్రయాణాన్ని నిర్ణయించగలదు. అందుకే రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత నమ్మకాలను రాజకీయ లాభనష్టాలతో కలపకుండా, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అవకాశవాదానికి బదులుగా సిద్ధాంతపరమైన స్థిరత్వం, వ్యక్తిగత నిజాయితీ, ప్రజాసేవే రాజకీయ నాయకుడి అసలైన బలంగా మారితేనే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుంది.

# వైసీపీని ముంచుతున్న కోటరి

**విజయవాడ, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** వైఎస్సార్‌సీపీలో గతంలో పనిచేసిన కీలక నేత, ఇప్పుడు చక్రం తిప్పుతున్న మరో నేత మధ్య నెలకొన్న విభేదాలు క్రమంగా బహిరంగ విమర్శలకు దారితీస్తున్నాయి. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మధ్య సాగుతున్న మాటల యుద్ధం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కీలకంగా వ్యవహరించిన నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వైసీపీ అంతర్గత పరిస్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. విజయసాయిరెడ్డి విడుదల చేసిన బహిరంగ లేఖపై సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. జగన్ విజయసాయిరెడ్డిని ఎక్కువగా అభిమానించారని, గుర్తు చేశారు. తమను లక్ష్యంగా చేసుకుంటే తమ స్పందన కూడా గట్టిగానే ఉంటుందని హెచ్చరించారు. విజయసాయి ఆరోపణలను ఇకపై పట్టించుకోబోనని, పార్టీ నేతలు కూడా వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తనపై కేసులు నమోదైన సమయంలో తాను రాజకీయాల్లో లేనని సజ్జల పేర్కొన్నారు. 2024 తర్వాత పలువురు వైసీపీ నేతలు లిక్కర్ కేసుల్లో అరెస్టయిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. విజయసాయిరెడ్డి మాత్రం ఎందుకు అరెస్టు కాలేదనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. విజయసాయి తనను తాను ఎక్కువగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. వైసీపీలో ఇప్పటికే నాయకత్వం, పార్టీ భవిష్యత్తుపై చర్చ జరుగుతున్న సమయంలో కీలక నేతల మధ్య బహిరంగ విమర్శలు పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారే



అవకాశం ఉంది. జగన్ చుట్టూ ఉండే నాయకత్వ వ్యవస్థపైనా గతంలో పలువురు నేతలు విమర్శలు చేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు విజయసాయి--సజ్జల వివాదం ఆ చర్చకు మరోసారి తెరతీసినట్లయింది. ఇద్దరు నేతల మధ్య విభేదాలు మరింత ముదరకముందే పార్టీ అధినేత వైఎస్ జగన్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు జగన్ ప్రకటించిన నేపథ్యంలో, ముందుగా పార్టీలోని అంతర్గత విభేదాలను చక్కదిద్దుకోవడం కీలకంగా మారింది. పార్టీకి చెందిన కీలక నేతలే బహిరంగంగా పరస్పరం విమర్శలు చేసుకోవడం కార్యకర్తల్లోనూ, ప్రజల్లోనూ ప్రతికూల సంకేతాలు పంపే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు వైసీపీకి దూరమైన నేపథ్యంలో తాజా వివాదం పార్టీ బలహీనతకు సంకేతంగా మారకుండా జగన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డి--సజ్జల మధ్య మాటల యుద్ధం ఇక్కడితో ఆగుతుందా? లేక మరింత ముదురుతుందా? దీనిపై వైసీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# వంద నియోజకవర్గాల్లో నేతలు కావలెను

**తిరుపతి, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళవుతుంది. వైసీపీ అధికారం కోల్పోయి కూడా రెండున్నరేళ్ళయ్యింది. అయినా ఇప్పటికీ వైసీపీ కోలుకోలేదు. ఓటమికి కారణాలు అన్వేషించకుండా రకరకాల ఆరోపణలతో కాలం వెళ్ళబుచ్చుతుంది. ఓటమి తర్వాత కూడా అధినేత జగన్ లో మార్పు రాలేదని ఆ పార్టీ శ్రేణులు లోలోన కుమిలి పోతున్నారు. అధినాయకుడు పట్టించుకోడు, స్థానిక నాయకులు బయటకు రావడం లేదు. దీంతో వైసీపీ కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అదే మాట చెబుతున్నాడు వైసీపీ ఆస్థాన ' సర్వే' యర్ ఆరా మస్తాన్. ఇటీవల విడుదలైన మూడ్ ఆఫ్ సర్వే నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడినట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగతంగా వైసీపీ బలహీనంగా వుందని చెప్పిన ఆయన మొత్తం 175 నియోజకవర్గాల్లోని 70 స్థానాల్లో సరైన ఇంచార్జిలు లేరని కేవలం 60 నియోజకవర్గాల్లో మాత్రమే సరైన అభ్యర్థులు వున్నారని కుండబద్దలు కొట్టారు. వారిలో చాలా మంది హైదరాబాద్ లో వ్యాపారాలు చేసుకుంటూ నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారని తెలిపారపార్టీ నాయకత్వం నాయకులను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కేడర్లో తీవ్ర అసంతృప్తి వుందని, కొంతమంది కార్యకర్తలు సొంత డబ్బులు ఖర్చు చేసి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పార్టీ అధినేత జగన్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తలతోనైనా సమావేశాలు పెట్టి మాట్లాడితే బాగుంటుందని కొందరు పార్టీ నాయకులు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ సమాచారం అధినేతకు చేరవేసే దారులు వెదుకుతున్నారని చెప్పినట్టు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే పార్టీ అధినేత జగన్ కు వున్న ఇమేజ్, చరిష్మా మీదనే పార్టీ నడుస్తుందని చెప్పిన ఆరా మస్తాన్ నాయకత్వ స్థాయిలో లోపాలు సరిదిద్దుకోకపోతే క్షేత్ర స్థాయిలో నష్టం జరుగుతుందని వివరించారు. పార్టీకి బలమైన లీడర్షిప్, కేడర్ చాలా అవసరమన్నారు. జగన్ ఒంటరి పోరాటం మీదనే ఆధారపడితే నష్టం తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం మీద ప్రజల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ అది వ్యతిరేకతగా మారలేదని విశ్లేషించారు. ఇంకా మూడేళ్ల సమయం వుందని, అప్పటి పరిస్థితిని ఇప్పుడే అంచనా వేయడం సరికాదన్నారు. సర్వేలు చూసి వైసీపీ కేడర్ సంబరాలు చేసుకుంటే తప్పులో కాలేసినట్టవుతుందని హెచ్చరించారు. కూటమికి నేతృత్వం వహిస్తున్న టీడీపీకి బలమైన కేడర్ వుందని, దాన్ని ఢీ కొట్టడం అంత ఈజీ కాదన్నారు. ఆరా మస్తాన్ చేసినట్లు చెబుతున్న ఈ వ్యాఖ్యలు ఏపీలో సంచలనం సృష్టిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఆయన వైసీపీ గెలుస్తుందని సర్వే వెల్లడించిన సంగతి తెలిసిందే.

## గూగుల్ డేటాకు అంతా రెడీ




**విశాఖపట్టణం, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** గూగుల్ భారత్‌లో తన స్మార్ట్‌ఫోన్, ఏఐ ప్రాజెక్టులను విస్తరిస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, గూగుల్ భారత్‌లో తన ప్రధాన ఏఐ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును వేగంగా విస్తరిస్తోంది. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీని నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. అంతేకాకుండా, ఈ ప్రాజెక్ట్ మొదటి దశలో ఉందని, రాబోయే 24 నుంచి 30 నెలల్లో ఇది పూర్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. నివేదిక ప్రకారం, ఈ మొత్తం ప్రాజెక్టుకు ఏకకాలంలో బహుళ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గూగుల్ అధికారి అలెగ్జాండర్ స్మిత్ పేర్కొన్నారు. ఈ సంస్థ ఏప్రిల్‌లో విశాఖపట్నంలో 1+ఔ ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మాణాన్ని ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ 2028 నాటికి ప్రారంభం కావచ్చని ఇప్పుడు భావిస్తున్నారుఅంతేకాకుండా, ఈ మొత్తం ప్రాజెక్టును పూర్తిగా కార్యరూపం ఇవ్వడానికి ఐదు సంవత్సరాల వరకు పట్టవచ్చు. అంతేకాక, ఆ కంపెనీ 2025 నుంచి 2030 మధ్య దేశంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. గూగుల్‌కు, భారత్‌లో తన ఏఐ సేవలను బలోపేతం చేయడంలో ఈ ఏఐ హబ్ కీలక పాత్ర పోషించగలదు. అంతేకాకుండా, తమ ఏఐ హబ్, సేవలకు భారత్ ఒక ఆశాజనకమైన మార్కెట్ అని ఆ సంస్థ విశ్వసిస్తోంది. ఇది భారత్‌లోని ప్రజలకు అనేక అవకాశాలను కల్పించగలదు. మీ సమాచారం కోసం, గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విస్తరించడమే కాకుండా, తన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను మరింత మెరుగుపరచడానికి విశాఖపట్నంలో ఒక కొత్త సి-కేబుల్‌పై కూడా పనిచేస్తోంది. ఈ వేగవంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి ప్రధాన దేశాలకు కంపెనీ ఏఐ హబ్ నేరుగా కనెక్షన్‌లను ఏర్పాటు చేసుకోవడానికి వీలు కల్పిస్తాయనివేదికల ప్రకారం, విశాఖపట్నంలో నిర్మిస్తున్న ఏఐ డేటా సెంటర్ హబ్ పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో పనిచేయనుంది. ఈ 1 గిగావాట్ డేటా సెంటర్ ఎయిర్-కూల్డ్ టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. అంతేకాకుండా, సాధారణంగా డేటా సెంటర్లు చాలా నీటిని వినియోగిస్తాయి, కానీ గూగుల్ ఈ సెంటర్‌లో నీటిని నియంత్రిత పద్ధతిలో ఉపయోగించాలని యోచిస్తోంది. దేశ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తన డేటా సెంటర్‌ను ప్రారంభించాలని యోచిస్తోందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

## నో మైనింగ్ జోన్ గా పంచదార్లకొండ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండల పరిధిలో ఉన్న చారిత్రాత్మక పుణ్యక్షేత్రం పంచదార్ల కొండలను నో మైనింగ్ జోన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం గనుల, భూగర్భ శాస్త్ర శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పంచదార్ల కొండల పరిధిలో గతంలో మంజూరు చేసిన 2,153 హెక్టార్ల విస్తీర్ణంలోని గ్రావెల్ క్వారీ లీజును తక్షణమే రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గనుల తవ్వకాల వల్ల పంచదార్ల ప్రాంత పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడమే కాకుండా, శతాబ్దాల నాటి పురాతన దేవాలయం, స్థానిక సహజ జల వనరులు, పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు చేసిన ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పలు ప్రభుత్వం శాఖల తనిఖీల రిపోర్ట్, ఆరో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ రద్దు నిర్ణయం తీసుకుంది. పంచదార్ల కొండల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలకు గతంలో విజయ్ కుమార్ నాయుడు దాసమన్ని అనే వ్యక్తికి 2153 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రావెల్ క్వారీ లీజును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది మే 14, 2036వరకు అమల్లో ఉండాలి. ఈ లీజుపై వచ్చిన విమర్శలు, వివిధ వర్గాల ఫిర్యాదు, ప్రభుత్వ వర్గాల నివేదికలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం లీజును రద్దు చేసింది. రాంబిల్లి మండలంలోని పంచదార్ల కేవలం సాధారణ కొండల ప్రాంతం కాదు. అది శతాబ్ధాల నాటి ఘనమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం. ఇక్కడ వెలిసిన పురాతన ఆలయాలు, చారిత్రక శిల్పకళా సంపద ఆంధ్రప్రదేశ్ సంస్కృతికి నిదర్శనాలు. పంచదార్ల కొండల నుంచి వచ్చే సహజ సిద్ధమైన ప్రవాహాలు, నీటి ఊటలు ఇక్కడి ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచాయి. ఇక్కడ జరిగే మైనింగ్, పేలుళ్ల కారణంగా దేవాలయానికి ప్రమాదంగా మారిందని ఫిర్యాదులు వచ్చాయి. ఇది చారిత్రక వారసత్వ సంపదకు ముప్పుగా మారింది. అందుకే రిపోర్ట్స్ ఆధారంగా ఈ ప్రాంతాన్ని నో మైనింగ్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. అన్నింటి కంటే ముఖ్యంగా పంచదార్ల కొండలు స్థానిక పరిసర ప్రాంతాలకు ప్రధాన భూగర్భ జల వనరుగా పనిచేస్తాయి. మైనింగ్ కారణంగా సహజ జల నిల్వ సామర్థ్యం దెబ్బతింది. ఇది భవిష్యత్‌లో మరింత నీటి ఎద్దడికి కారణం అవుతుందని గ్రహించిన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచదార్ల కొండల్లో మైనింగ్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. అక్కడ వైసీపీ ఆందోళన చేపట్టింది. అక్రమ మైనింగ్‌తో ప్రభుత్వం పెద్దలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాజకీయ పోరాటం కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభావితం చేసింది.

## అడ్డగోలుగా రేషన్ మాఫియా

**గుంటూరు, సెప్టెంబర్ 1, పెన్ పవర్:** గుంటూరు జిల్లాలో పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. రేషన్ డీలర్లను లక్ష్యంగా చేసుకుని 'బియ్యం మాఫియా' బెదిరింపులకు దిగుతుండటంతో డీలర్లు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా, బ్లాక్ మార్కెట్ తరలించేందుకు తమకే అప్పగించాలంటూ కొంతమంది మాఫియా ముఠా నాయకులు డీలర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ అక్రమాలకు సహకరించని రేషన్ డీలర్లపై భౌతిక దాడులు, ప్రాణాపాయ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ దందా వెనుక తిరుమలశెట్టి అనిల్ అనే వ్యక్తి, అతని అనుచరులు ఉన్నారని గుంటూరు జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అనిల్ మరియు అతని గ్యాంగ్ నుంచి తమకు తీవ్ర ప్రాణహాని ఉందంటూ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడైన అనిల్‌పై ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, బెదిరింపులకు సంబంధించిన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని సంఘం నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో కూడా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాలను స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి స్వయంగా పట్టుకుని అధికారులకు అప్పగించిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. అయినప్పటికీ రేషన్ మాఫియా ఆగడాలు తగ్గకపోవడంతో, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు గుంటూరు జిల్లా ఎస్పీ (ర్రా) ని కలిసి వినతిపత్రం సమర్పించారు. క్షేత్రస్థాయిలో డీలర్లపై దాడులకు తెగబడుతున్న రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, మాఫియాను పూర్తిగా కట్టడి చేసి డీలర్లకు తగిన పోలీస్ రక్షణ కల్పించాలని వారు ఎస్పీని కోరారు. పేదల బియ్యాన్ని దోచుకుంటూ, డీలర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ రేషన్ మాఫియా వెనుక ఉన్న పెద్దలెవరో తేల్చాలని గుంటూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## మెస్సీ నెట్‌వర్త్ చూస్తే షాకవ్వాల్సిందే.. 1.1 బిలియన్ సంపద ఎలా కూడబెట్టాడంటే?



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న లియోనెల్ మెస్సీ మైదానంలో గోల్స్‌తో రికార్డులు సృష్టించడమే కాదు.. ఆర్థికంగానూ ఒక భారీ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఆయన సాధించిన విజయావకాశాలు.. మైదానంలో చూపిన అసాధారణ నైపుణ్యం ఆయనను ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రీడాకారుడిగా నిలబెట్టాయి. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం.. మెస్సీ నెట్‌వర్త్ సుమారు $1.1 బిలియన్. భారతీయ కరెన్సీలో ఇది దాదాపు రూ.10,500 కోట్లకు పైమాటే. కేవలం ఆట ద్వారా వచ్చిన పారితోషికంతోనే కాకుండా చతురతతో కూడిన పెట్టుబడులు, అంతర్జాతీయ బ్రాండ్ డీల్స్ ద్వారా మెస్సీ ఈ స్థాయిలో సంపదను కూడబెట్టాడు. మెస్సీ ఆర్థిక ప్రస్థానానికి ప్రధాన పునాది బార్సిలోనా క్లబ్‌లోనే పడింది. చిన్న వయసులోనే ఆ క్లబ్‌లో చేరిన మెస్సీ.. అగ్రశ్రేణి ఆటగాడిగా ఎదిగే కొద్దీ రికార్డు స్థాయి వేతనాలు, భారీ బోనస్‌లు అందుకనే స్థాయికి చేరుకున్నాడు. బార్సిలోనా తరఫున అనేక ట్రోఫీలు గెలవడంతో పాటు వ్యక్తిగత అవార్డులు సాధించడం ఆయన మార్కెట్ విలువను ఆకాశానికి ఎత్తింది. ఆ తర్వాత ఫ్రెంచ్ క్లబ్ పారిస్ సెయింట్–జెర్మైన్ (పీఎస్.జీ) తరఫున ఆడుతూ భారీ పారితోషికాన్ని, అదనపు కమర్షియల్ అవకాశాలను స్వీకరించాడు. ఇక అమెరికాలోని 'ఇంటర్ మియామీ' క్లబ్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మెస్సీ కెరీర్‌లోనే అత్యంత లాభదాయకంగా మారింది. అమెరికన్ మార్కెట్‌లో ఫుట్‌బాల్‌కు క్రేజ్ పెంచడంతో పాటు ఆపిల్ టీవీ ప్లస్ ప్రసారాల వాటా.. అడిడాస్ షేర్లతో కూడిన ఒప్పందాలు ఆయన ఆదాయాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. మెస్సీ సంపదలో కేవలం ఆట ద్వారా వచ్చే ఆదాయమే కాకుండా ప్రకటనలు, స్పాన్సర్‌షిప్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అడిడాస్‌తో జీవితకాల ఒప్పందంతో పాటు పెప్సికో, మాస్టర్‌కార్డ్, సైటో వంటి అంతర్జాతీయ కంపెనీలకు ప్రచారకర్తగా వ్యవహరిస్తూ ఏడాదికి వందల కోట్లు ఆర్జిస్తున్నాడు. దీనికి తోడు వ్యాపార రంగంలోనూ మెస్సీ తన మార్కు చూపిస్తున్నాడు. విలాసవంతమైన హోటళ్ల శ్రేణి , సొంత దుస్తుల బ్రాండ్ 'ది మెస్సీ స్టోర్', రియల్ ఎస్టేట్ రంగాలు ఆయన ఆస్తుల విలువను నిరంతరం పెంచుతున్నాయి. మైదానంలో అసాధారణ ప్రతిభతో జగజ్జేతగా నిలిచిన మెస్సీ, పక్కా ఆర్థిక ప్రణాళికతో బిలియనీర్‌గా మారి ఒక గ్లోబల్ స్పోర్ట్స్ బ్రాండ్‌గా అవతరించిన తీరు నిజంగా అద్భుతమైనది.

## బొత్సపై అల్లుడు శ్రీను కినుక?! జడ్పీ చైర్మన్ పీఠంపై ఫ్యామిలీలో లొల్లి



ఉత్తరాంధ్రలో వైసీపీ రాజకీయాలను శాసిస్తున్న సీనియర్ నేత, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణకు సొంత ఇంట్లోనే కుంపటి రాజుకుందని సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. విజయనగరం జడ్పీ చైర్మనుగా తన కుమార్తె పోటీ చేస్తుందంటూ బొత్స చేసిన ప్రకటనను సొంత కుటుంబ సభ్యులే వ్యతిరేకిస్తున్నారనేది ఆ ప్రచారం సారంశమని చెబుతున్నారు. బొత్స ప్రకటన పట్ల ప్రస్తుత జడ్పీ చైర్మన్, బొత్సకు స్వయాన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు అసంతృప్తికి లోనవుతున్నారని అంటున్నారు. తనతో మాట మాత్రం చెప్పకుండా బొత్స చేసిన ప్రకటనను జడ్పీ చైర్మన్ జీర్ణించుకోలేకపోతున్నారని చెబుతున్నారు. అయితే ఈ వాదనను బొత్స అనుచరులు కొట్టి పడేస్తున్నారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తన మామ బొత్స మాట జవదాటరని అంటున్నారు. మేనల్లుడిని ఎమ్మెల్యే చేయాలనే ఉద్దేశంతోనే బొత్స ఉన్నారని, అందుకే తన కుమార్తెను జడ్పీ బరిలో దింపాలని భావిస్తున్నారని చెబుతున్నారు.సీనియర్ నేత బొత్స తన కుమారుడు, కుమార్తెను రాజకీయాల్లోకి తేవాలని భావిస్తున్నారని చెబుతున్నారు. అయితే ఇక్కడే కుటుంబంలోని మరికొందరు ఇబ్బంది పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ప్రధానంగా సీనియర్ బొత్సకు నీడలా పనిచేసిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులో ఈ ఆవేదన మరింత ఎక్కువగా ఉందని బొత్స సన్నిహిత వర్గాల్లో ప్రచారం జరుగుతోందని అంటున్నారు. ఈ కారణంగానే జడ్పీ చైర్మన్ తన ఆవేదనను మామ బొత్సకు తెలియజేయాలనే ఉద్దేశంతో కొంతకాలంగా బొత్స పర్యటనలకు దూరంగా ఉంటున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ ప్రత్యర్థులే ఈ ప్రచారం సృష్టించారని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని బొత్స అనుచరులు చెబుతున్నారు.

**ఎందుకీ ప్రచారం?**

బొత్స నీడలో రాజకీయం చేసిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లాలో తనకంటూ ఒక క్రేజ్ సంపాదించుకున్నారు. ప్రధానంగా బొత్స తర్వాత ఆయన ప్రాతినిధ్యం వహించిన చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. అయితే బొత్స ఏమనుకున్నారో కానీ, జడ్పీ చైర్మనును పక్క జిల్లాలోని భీమిలి నియోజకవర్గ ఇంచార్జిగా పంపారు. ఈ నియామకంపై ఆయన నొచ్చుకున్నారనేది సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం. కానీ, పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి ఆదేశాలతోనే విజయనగరం జడ్పీ చైర్మన్ ను భీమిలి ఇంచార్జిగా నియమించారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. బొత్సతోపాటు జడ్పీ చైర్మనుకు అధినేతతో సాన్నిహిత్యం ఉందని, ఆయన సేవలకు గుర్తింపునివ్వడంతోపాటు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీకి దింపాలని అధినేత ఆలోచించారని, అందుకే ఆయనకు భీమిలి బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

**అసంతృప్తి నిజమేనా?**

అయితే సిట్టింగు చైర్మనుగా ఉన్న తనను కాదని తన మేనమామ చేసిన ప్రకటనతో మజ్జి శ్రీనివాసరావు షాక్ తిన్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలా అని ఆయన ఇంతవరకు బొత్సను విమర్శించినట్లుగా, వ్యతిరేకించినట్లుగా ఎక్కడా బయటపడలేదు. బొత్స పర్యటనకు దూరంగా ఉంటున్నారనే ఏకైక కారణంతోనే సోషల్ మీడియాలో బొత్స ప్రత్యర్థులు ఎక్కువగా ప్రచారం చేస్తున్నారని చెబుతున్నారు.

## 45 రోజుల పసిపాపను కాపాడారు.. నేపాల్ లో అద్భుతం జరిగింది



నేపాల్‌లో ప్రకృతి సృష్టించిన బీభత్సం మధ్య ఒక అద్భుతమైన ఘటన చోటుచేసుకుంది. చుట్టూ వరద నీరు.. ఎటు చూసినా ప్రమాదమే.. ప్రాణాలు ఎప్పుడు పోతాయో తెలియని పరిస్థితి. ఇలాంటి సమయంలో 45 రోజుల పసిపాపతో పాటు ఆమె తల్లి సురక్షితంగా బయటపడటం అక్కడి ప్రజల్లో కొత్త ఆశను నింపింది. రెస్క్యూ సిబ్బంది సమయానికి స్పందించడంతో ఆ చిన్నారి ప్రాణాలతో బయటపడింది. నేపాల్‌లోని రసువా ప్రాంతం ఇటీవల భారీ వరదలు, ఫ్లాష్ ఫ్లడ్స్‌తో అతలాకుతలమైంది. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదలు అనేక ప్రాంతాలను ముంచెత్తాయి. వరద ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో పలువురు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. అదే సమయంలో ఓ తల్లి తన కేవలం 45 రోజుల వయసున్న పసికందుతో ఇంట్లోనే చిక్కుకుపోయింది.

బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ఆ తల్లి తన బిడ్డను గుండెలకు హత్తుకుని భయంతో రోజులు గడిపింది. ఒకవైపు వరద నీరు.. మరోవైపు అప్పుడే లోకాన్ని చూసిన తన బిడ్డను ఎలా కాపాడుకోవాలన్న ఆందోళన. ఆ తల్లి అనుభవించిన ఆ వేదనను మాటల్లో చెప్పడం కూడా కష్టం. చివరకు దాదాపు వారం రోజుల తర్వాత రెస్క్యూ సిబ్బంది వారి ఆచూకీ గుర్తించారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వరద ప్రభావిత ప్రాంతంలోకి వెళ్లిన సిబ్బంది.. తల్లి, బిడ్డను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే రెస్క్యూ సిబ్బంది దృష్టిని ఆకర్షించింది ఆ 45 రోజుల పసిపాపే. ఇన్ని రోజుల పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ బిడ్డ సురక్షితంగా ఉండటాన్ని చూసి మహిళా జవాన్లు భావోద్వేగానికి గురయ్యారు. ఆ చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని మురిసిపోయారు. కొద్దిసేపు ఆ పాపను తమ బిడ్డలాగే చూసుకుంటూ ప్రేమను పంచారు. ఆ తర్వాత తల్లీబిడ్డలను సమీపంలోని క్యాంపుకు తరలించారు. అక్కడ వారికి అవసరమైన సహాయం అందించారు. తాము వరదల సమయంలో ఇంట్లో చిక్కుకుపోయామని చిన్నారి తల్లి రెస్క్యూ సిబ్బందికి వివరించారు. ఒకవైపు ప్రకృతి విలయం.. మరోవైపు ప్రాణాల కోసం పోరాటం. ఆ భయానక పరిస్థితుల్లో 45 రోజుల పసిపాప సురక్షితంగా బయటపడటం నిజంగా ఒక అద్భుతమే. ఆ చిన్నారి ముఖంపై కనిపించిన అమాయకపు చిరునవ్వు.. ఆమెను చూసి మురిసిపోయిన మహిళా జవాన్ల కళ్లలో కనిపించిన ఆనందం.. విపత్తుల మధ్య కూడా మానవత్వం ఇంకా బతికే ఉందని చెప్పే గొప్ప దృశ్యంగా నిలిచింది.

వరదలు ఎన్నో విషాదాలను మిగిల్చినా.. ఈ చిన్నారి కథ మాత్రం చీకటిలో వెలుగులా మారింది. ప్రాణాలు కాపాడటమే తమ కర్తవ్యంగా భావించిన రెస్క్యూ సిబ్బంది చేసిన ఈ ప్రయత్నం.. ఒక తల్లి ఒడిని, ఒక పసిబిడ్డ భవిష్యత్తును కాపాడింది.

## బ్యాంకులో రూ.7.4 కోట్ల నకిలీ కరెన్సీ: పీఎన్‌బీలో ఇంటి దొంగల పని!

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సహారన్‌పూర్‌లో బ్యాంకు ఉద్యోగుల కుంభకోణం సంచలనం సృష్టిస్తోంది. ప్రజల డబ్బును భద్రంగా దాయాల్సిన బ్యాంకును అక్కడి ఉద్యోగులే లూటీ చేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సహారన్‌పూర్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్రాంచ్‌లో జరిగిన ఈ ఘరానా మోసంలో ఏకంగా రూ.7.4 కోట్ల అసలు కరెన్సీ మాయం చేశారు. ఈ కరెన్సీ స్థానంలో నకిలీ నోట్లు దాయడం బ్యాంకింగ్ రంగంలో కలకలం రేపింది. ఈ కుంభకోణానికి బాధ్యులైన ముగ్గురు సీనియర్ మేనేజర్లను అధికారులు సస్పెండ్ చేశారు.




**ఆర్బీఐ తనిఖీలతో బయటపడిన బండారం**

ఈ భారీ మోసం ఒక్కసారిగా వెలుగులోకి రాలేదు. ఆగస్టు 10న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి సహారన్‌పూర్ బ్రాంచ్ నుంచి పంపిన నగదులో స్వల్ప తేడాలు గమనించడంతో అసలు నాటకం బయటపడిందని చెబుతున్నారు. ఆర్బీఐకి చేరిన నగదు కట్టలను పరిశీలించగా, లెక్కల్లో సుమారు రూ.4.36 లక్షలు తక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ చిన్న తేడాపై అనుమానం వ్యక్తం చేసిన ఆర్బీఐ వర్గాలు, వెంటనే సమగ్ర ఆడిట్ నిర్వహించాలని బ్యాంకును ఆదేశించాయి. ఈ తనిఖీల్లోనే అసలు నిజాలు బయటపడటం బ్యాంకు అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేసిందని అంటున్నారు.

**అసలు నోట్లకు ఎసరు**

బ్యాంకులోని అత్యంత సురక్షితమైన స్ట్రాంగ్ రూమ్‌లోనే ఈ తతంగం నడిచిందని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం స్ట్రాంగ్ రూమ్‌లోని నగదు నిల్వలు ఎంతో పటిష్టమైన భద్రత మధ్య ఉండాలి. అయితే, బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న కొందరు మేనేజర్లు తమకున్న అధికారాలను అడ్డం పెట్టుకుని, స్ట్రాంగ్ రూమ్ నుంచి దఫదఫాలుగా రూ.7.4 కోట్ల మేర కరెన్సీ నోట్లను తరలించారని అంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఆ స్థానంలో నకిలీ నోట్లను పెట్టి భర్తీ చేశారని, రిజర్వు బ్యాంకు ఆదేశాలతో చేపట్టిన స్పెషల్ ఆడిట్ లో మొత్తం బండారం బయటపడిందని అంటున్నారు.

**ముగ్గురి సస్పెన్షన్**

బ్యాంకు పవిత్రతను, ఖాతాదారుల నమ్మకాన్ని కాపాడాల్సిన సీనియర్ అధికారులే ఈ అక్రమాలకు పాల్పడటం గమనార్హం. ఆడిట్ నివేదిక ఆధారంగా ఈ కుంభకోణంలో ప్రత్యక్ష ప్రమేయం ఉన్న ముగ్గురు సీనియర్ మేనేజర్లను బ్యాంకు యజమాన్యం తక్షణమే సస్పెండ్ చేసింది. అంతేకాకుండా, నిందితులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ భారీ కుంభకోణంలో మరెవరికైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు.

**ఖాతాదారుల్లో భయాందోళనలు**

ఈ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. నమ్మకానికి ప్రతిరూపంగా ఉండాల్సిన బ్యాంకు అధికారులే ఇలాంటి దేశద్రోహపు

చర్యలకు పాల్పడితే సామాన్యుల ధనానికి భద్రత ఎక్కడ అనే ప్రశ్న తలెత్తుతోంది. బ్యాంకులు తమ అంతర్గత భద్రతా విధానాలను, ఆడిట్ ప్రక్రియలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరాన్ని ఈ ఘటన తీవ్రంగా హెచ్చరిస్తోందని అభిప్రాయపడుతున్నారు.


## రండి బాబూ రండి.. డాలర్లను దాచండి.. దేశంలోనే పెళ్లి చేసుకోండి.. ఇదీ మోడీసార్ పిలుపు

భారత ఆర్థిక వ్యవస్థ ఏకంగా 7.8 శాతం వృద్ధి రేటుతో రోదసిలోకి దూసుకెళ్తుంటే సగటు భారతీయుడు కాస్త ఊపిరి పీల్చుకుని రిలాక్స్ అవుదామని అనుకున్నాడు. ఇక సెలవులకు థాయిలాండ్ బీచ్‌కో, కుర్రాడి పెళ్లి కోసం ఇటలీలోని లేక్ కోమోకో వెళ్దామని ప్లాన్‌లు వేసుకుంటున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలందరికీ ఊహించని ఒక భారీ 'ఆర్థిక హోమ్‌వర్క్' ఇచ్చారు. "అసలు స్విట్జర్లాండ్ మంచు కొండలు ఎందుకు సామీ? మన కాశ్మీర్, కులు–మనాలి ఉండగా.. విదేశాల్లో రూపీలను డాలర్లుగా మార్చి తగలేసే బదులు.. ఆ స్వదేశీ సొమ్మును మన దేశీ వ్యాపారుల జేబుల్లోనే తిరగనివ్వండి" అంటూ ఒక గట్టి కౌన్సెలింగ్ ఇచ్చేశారు.

**ఇటలీ సరస్సులు వర్సెస్ మన ఊరి కళ్యాణ మంటపాలు**

మనవాళ్లకు డెస్టినేషన్ వెడ్డింగ్స్ అంటే ఒక రేంజ్ క్రేజ్ వచ్చిపడింది. అయితే ఏ ఇటలీ సరస్సు పక్కనో వేల కోట్లు కుమ్మరించి చేసుకునే పెళ్లి కంటే మన ఊరి పందిరి కింద గట్టిగా మైక్ సెట్ పెట్టి చేసుకుంటే వచ్చే మజానే వేరు కదా.. పారిస్, లండన్ వీధుల్లో తిరిగే కంటే మన లోకల్ బస్సు ఎక్కి పర్యాటకాన్ని ఉద్ధరిస్తే దేశానికి ఎంత మేలు.. పైగా ప్రధాని మాస్టర్ ప్లాన్ ప్రకారం.. మీ ఇంటి పెళ్లి బడ్జెట్ ఏదో విదేశీ హోటళ్లకు పోకుండా మన దేశంలోనే ఖర్చు చేస్తే ఇక్కడి టెంట్ హౌస్ బాబాయ్‌ల నుంచి, ఫొటోగ్రాఫర్లు, డెకరేటర్లు, క్యాటరింగ్ మేస్త్రీల వరకు అందరి ఇళ్లలోనూ దీపావళి వెలుగులు నిండుతాయి. అంటే మీరు చేసుకునే ఒక పెళ్లి డైరెక్ట్‌గా భారత జీడీపీ కి బూస్టర్ డోస్ లాంటిదన్నమాట..

**లాకర్ల బంగారం కంటే.. మార్కెట్ రూపాయే ముద్దు..**





ఇక మోదీ మరో డెలికేట్ పాయింట్‌పై కూడా చేయి వేశారు. "అవసరం లేకపోతే బంగారం కొనడం కాస్త తగ్గించండి బాబోయ్" అని సున్నితంగా చెప్పారు. మన దేశంలో పండక్కి, పబ్బానికి, చివరకు ఊరికే ఖాళీగా ఉన్నా బంగారం కొనడం ఒక సెంటిమెంట్. కానీ ఆ పసిడి దిగుమతుల వల్ల మన దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు పెట్రోల్ ఆవిరి అయినట్టుగా కరిగిపోతున్నాయన్నది ప్రభుత్వ పెద్దల ఆందోళన. అందుకే "బీరువా లాకర్లలో నిద్రపోయే బంగారం కంటే.. మార్కెట్ వీధుల్లో గలగలలాడే రూపాయే ముద్దు" అని మోదీ పరోక్షంగా సందేశమిచ్చారు.

**రాజకీయ మసాలా లేకుండా స్పీచ్ ముగుస్తుందా?**

కేవలం ఆర్థిక పాఠాలతోనే ముగిస్తే అది ప్రసంగం ఎలా అవుతుంది? అందుకే రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' ప్రచారానికి కౌంటర్‌గా 'ఝూట్ కీ గూంజ్' (అబద్ధాల హోరు) అంటూ ఒక ఊపు ఊపారు. దీంతో ఈ ఆర్థిక సందేశానికి కావాల్సినంత రాజకీయ స్పైసీ మసాలా కూడా తోడైంది.

**2047 మాస్టర్ ప్లాన్ అసలు సీక్రెట్ ఇదే**

మొత్తానికి 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలంటే.. మనం జేబులోంచి తీసే ప్రతి రూపాయి విదేశీ కంపెనీల ఖాతాల్లోకి కాకుండా స్వదేశీ వ్యాపారుల చేతుల్లోకే వెళ్లాలన్నది ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు సీక్రెట్. 7.8 శాతం గ్రోత్ రేట్ అనేది కేవలం పేపర్ మీదుండే అంకె కాదని.. దాన్ని కాపాడుకోవడానికి 140 కోట్ల మంది ప్రజలు తమ విదేశీ విమాన టిక్కెట్లను క్యాన్సిల్ చేసుకుని.. దేశీ రైళ్లెక్కి ప్రయాణించడమే మార్గమని మోదీ గట్టిగానే గుర్తుచేశారు.

భారత్‌లో ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి) వైద్య విద్యా వ్యవస్థ శరవేగంగా విస్తరిస్తోంది. అయితే ఈ విస్తరణకు నేతృత్వం వహిస్తున్నది ప్రధానంగా ప్రైవేటు రంగమే. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2024లో ఆయుర్వేద కాలేజీల్లో 86 శాతం, హోమియోపతి కాలేజీల్లో 85 శాతం ప్రభుత్వేతర సంస్థలవే. 2021-2024 మధ్య అనుమతించిన సీట్లు 43 శాతం, మొత్తం ప్రవేశ సామర్థ్యం 25 శాతం పెరగగా, ఈ కాలంలోనే ఆయుష్ విద్య, శిక్షణ, పరిశోధన, నవకల్పన, సామర్థ్య నిర్మాణం కోసం కేంద్రం కేటాయించే 'ఆయుర్-జ్ఞాన్' నిధులు దాదాపు ఆరు రెట్లు పెరిగాయి. అలోపతి వైద్య విద్యకు సంబంధించి ఇలాంటి ఆందోళనలు, విద్యార్థులకు ఆధారాధారిత వైద్య విధానంలో సరైన శిక్షణ లభిస్తోందా అన్న ప్రశ్నకే పరిమితమైనప్పటికీ, ఆయుష్ వ్యవస్థకు సంబంధించిన ప్రశ్నలు శిక్షణ నాణ్యతపైనే కాక, విద్యార్థులకు ఏం శిక్షణ ఇస్తున్నారన్న దానిపైనా కేంద్రీకృతమై ఉన్నాయి. అంటే, ఈ వ్యవస్థలో నాణ్యతా సమస్యలు ప్రస్తుత విస్తరణకు చాలాకాలం ముందునుంచే ఉన్నాయని గమనించడం ముఖ్యం. 2005 నాటి కాగ్ ఆడిట్‌లో, హోమియోపతి కాలేజీల్లో సరిపడా ఆసుపత్రి పడకలు, ఔట్‌పేషెంట్ సేవలు, సిబ్బంది లేకపోవడం విస్తృతంగా కనిపించింది. 2020 నాటి జర్నల్ ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ కథనం కూడా, ఆనాటి ప్రమాణాల ప్రకారం అవసరమైన బోధనా సిబ్బందిలో అనేక సంస్థల్లో 50 శాతానికిపైగా కొరత ఉందని నివేదించింది. నియంత్రణ సంస్థ, జాతీయ భారతీయ వైద్య విధాన కమిషన్ (ఎన్‌సీఐఎస్‌ఎం), తనిఖీల్లో బోధనా సిబ్బంది బలం, మౌలిక సదుపాయాల్లో లోపాలు కనిపించిన తర్వాత తరచూ సంస్థలకు అనుమతి నిరాకరించడం లేదా నిలిపివేయడం చేస్తూ వచ్చింది. 2021లో పాత సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ (సీసీఐఎం) స్థానంలో ఏర్పడిన ఎన్‌సీఐఎస్‌ఎం, ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తూ, మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బంది, క్లినికల్ శిక్షణ, పరీక్షా ఫలితాల ఆధారంగా కాలేజీలను ఏ, బీ, సీ గ్రేడ్‌లుగా వర్గీకరిస్తోంది. ఇది పనిచేస్తున్న నియంత్రణ వ్యవస్థను చూపిస్తున్నా, ప్రైవేటు రంగం నేతృత్వంలోని విస్తరణ అదనపు ఆందోళనకు కారణమవుతోంది. ఎందుకంటే, బోధనా సిబ్బంది సంఖ్యను, ప్రయోగశాల మౌలిక సదుపాయాలను స్థిరంగా ఉంచుతూనే విద్యార్థుల ప్రవేశాలను గరిష్ఠీకరించాలన్న ప్రోత్సాహకాలు ఈ సంస్థలకు ఉన్నాయి. ఆగస్టు 21నాటికి, ఎన్‌సీఐఎస్‌ఎం అనుమతులు నిరాకరించిన 17 ఆయుర్వేద కాలేజీలను (అన్నీ ప్రయివేట్‌వే) జాబితా చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి మధ్యప్రదేశ్‌లోని 15 శాతానికిపైగా ప్రైవేటు ఆయుర్వేద కాలేజీలు గుర్తింపు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఇటీవలి నివేదికలు వెల్లడించాయి. బుర్హాన్‌పూర్, జబల్‌పూర్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద కాలేజీలు కూడా బోధనా సిబ్బంది, సదుపాయాల కొరతను ఎదుర్కొంటుండగా, విద్యార్థులు దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. హిల్‌సైడ్ ఆయుర్వేద మెడికల్ కాలేజీ (2023) కేసులో, "విద్యా సంస్థలు తరచూ ఆర్థిక లాభాల కోసం అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చుకుంటున్నాయి" అని కర్ణాటక హైకోర్టు అంగీకరించింది. జాతీయ హోమియోపతి కమిషన్, మొత్తం హోమియోపతి కాలేజీల్లో 41 శాతానికి అత్యల్ప గ్రేడ్ ఇచ్చింది, అందులో దాదాపు సగం ప్రైవేటు సంస్థలే.


## నాణ్యతపై నియంత్రణ!

కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్‌సీఐఎస్‌ఎం నిబంధనలు, "కాగితాలకే పరిమితమైన బోధనా సిబ్బంది"ని భారీ జరిమానాలు, సీట్ల తగ్గింపుతో శిక్షిస్తుండటం గమనార్హం. పంజాబ్‌లోని పాటియాలా ప్రభుత్వ ఆయుర్వేద కాలేజీలో సిబ్బంది కొరత కారణంగా అండర్‌గ్రాడ్యుయేట్ సీట్లు 40నుంచి 28కి, పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు 8నుంచి 6కి తగ్గించారు. ఇది ప్రైవేటు సంస్థలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ కాలేజీల్లోనూ ఈ సమస్య వ్యాపించిందని స్పష్టం చేస్తుంది. గత దశాబ్దంలో ఈ కాలేజీకి నాలుగోసారి ప్రవేశాలకు అనుమతి నిరాకరించడం, 59 మంజూరైన బోధనా సిబ్బంది పోస్టుల్లో కేవలం ఒక్క రెగ్యులర్ టీచరే ఉండటం, పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది.

మరోవైపు, విస్తరణ కూడా వేగంగానే కొనసాగుతోంది. 2025-26 విద్యా సంవత్సరానికి 31 కొత్త ఆయుర్వేద కాలేజీలకు ఎన్‌సీఐఎస్‌ఎం అనుమతి మంజూరు చేయగా, ఇవి 2,600కుపైగా కొత్త బీఏఎంఎస్ సీట్లను జోడించనున్నాయి. వీటిలో మహారాష్ట్ర నుంచి 21 సంస్థలు ఉండటం గమనార్హం. ఆయుర్వేద అండర్‌గ్రాడ్యుయేట్ కాలేజీల సంఖ్యలో మహారాష్ట్రే దేశంలో అగ్రస్థానంలో ఉంది. తర్వాతి స్థానాల్లో కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ ఉన్నాయి. ఇంత వేగంగా కొత్త కాలేజీలకు అనుమతులు ఇస్తూనే, ఇప్పటికే ఉన్న కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలను పటిష్ఠంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా నియంత్రణ సంస్థపై ఉంది. ఈ రెండు పరస్పర విరుద్ధమైన ధోరణులు.. వేగవంతమైన విస్తరణ, కఠినమైన నాణ్యతా నియంత్రణ ఏకకాలంలో సాగుతుండటం, ఆయుష్ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న మౌలిక సవాలును ప్రతిబింబిస్తుంది.

సారాంశంలో, ఆయుష్ విద్యా విస్తరణ, తగినంతగా లేని లేదా వివాదాస్పదమైన బోధనా సిబ్బంది బలం, తనిఖీ అవసరాల్లో వైఫల్యాలు, విద్యార్థుల ప్రవేశ సంఖ్యలు, కల్పిత బోధనా సిబ్బంది ఆరోపణలతో సహా నిరంతర నాణ్యతా సమస్యల మధ్యే జరుగుతోంది. కనిపిస్తున్న శరవేగవంతమైన విస్తరణ ఈ సమస్యలను తీవ్రతరం చేసిందని నిర్ధారణకు రావడం తొందరపాటే అయినా, నిరంతరంగా కొనసాగుతున్న నియంత్రణ ఉల్లంఘనలు కఠినమైన నాణ్యతా నియంత్రణను, ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న ప్రోత్సాహకాలను పునఃపరిశీలించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు, ఆయుష్ వైద్య విధానాలకు మద్దతిచ్చే శాస్త్రీయ ఆధారాలపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేవలం కాలేజీల సంఖ్యను, సీట్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా మాత్రమే ఆయుష్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయలేం. బోధనా సిబ్బంది నాణ్యత, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, క్లినికల్ శిక్షణ, రోగుల భద్రత వంటి మౌలిక అంశాలపై కఠినమైన, స్థిరమైన నిఘా ఉంచడం అత్యవసరం. ప్రైవేటు రంగం విద్యా వ్యవస్థ విస్తరణలో కీలక పాత్ర పోషిస్తున్నా, లాభాపేక్షతో నాణ్యతను త్యాగం చేసే ధోరణిని అరికట్టాల్సిన బాధ్యత నియంత్రణ సంస్థలదే. చివరిగా, సాంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక వైద్యశాస్త్ర ప్రమాణాలతో సమానంగా విశ్వసనీయంగా తీర్చిదిద్దాలంటే, కేవలం సంస్థాగత విస్తరణ సరిపోదు, దాని వెనుక పటిష్ఠమైన శాస్త్రీయ పరిశోధన, పారదర్శక మూల్యాంకనం, నిరంతర జవాబుదారీతనం కూడా అంతే అవసరం. ఆయుష్ వ్యవస్థపై ప్రజల విశ్వాసం, భవిష్యత్తులో దాని విస్తరణ రెండూ, ఈ నాణ్యతా ప్రమాణాలను ఎంత కచ్చితంగా అమలు చేస్తారన్న దానిపైనే ఆధారపడి ఉంటాయి!

## పనికొచ్చే పలుకు



## విత్తనమే విలువ.. పంట పర్యావసానమే!

"మీరు కోసే పంటను బట్టి కాకుండా, నాటే విత్తనాలను బట్టి ఆ రోజు విలువను అంచనా వేయండి". ఈ హితోక్తి చెప్పింది ప్రముఖ అమెరికన్ రచయిత విలియం ఆర్థర్ వార్డ్. ఈ మాటలు ఇప్పటికీ కోట్లాది మందికి మార్గదర్శకమే. విలియం ఆర్థర్ వార్డ్ (1921-1994) అమెరికాకు చెందిన ప్రముఖ స్ఫూర్తిదాయక రచయితల్లో ఒకరు. ఆయన తన జీవితకాలంలో 4,000 కంటే ఎక్కువ సందేశాత్మక వ్యాఖ్యలు రాశారు. ఈ వాక్యం మొదటిసారిగా మే 1963లో 'ఒక్లహోమా సిటీ స్టార్' పత్రికలో ప్రచురితమైంది. అయితే, రాబర్ట్ లూయిస్ స్టీవెన్సన్ అనే స్కాటిష్ రచయిత ఈ మాటలు చెప్పారని చాలామంది పొరబడుతుంటారు. కాని, ఆయన మరణించిన దశాబ్దాల తర్వాతే ఈ వాక్యం వెలుగులోకి వచ్చింది. వ్యవసాయ రంగాన్ని ఉదాహరణగా తీసుకుని వార్డ్ ఒక గొప్ప సూత్రాన్ని ఆవిష్కరించారు. పంట అనేది గతంలో చేసిన కష్టానికి లభించే తక్షణ ప్రయోజనం. కానీ విత్తనాలు నాటడమనేది భవిష్యత్తు విజయం కోసం చేసే నిశ్శబ్ద శ్రమ. "ప్రతి రోజూ పెద్ద విజయం సాధించలేకపోవచ్చు. కానీ భవిష్యత్తులో సాధించబోయే గొప్ప విజయాలకు పునాది వేసే రోజే నిజమైన మంచి రోజు" అని ఈ మాటలు స్పష్టం చేస్తున్నాయి.

సమాజంలో దీని ప్రాముఖ్యత

వెంటనే ఫలితాలు రావాలని కోరుకునే ధోరణి పెరుగుతున్న సమయంలో, పునాదుల నిర్మాణానికి పట్టే సమయాన్ని చాలామంది వృథాగా భావిస్తుంటారు. అయితే ఈనాటి విజయాలన్నీ గతంలో పడ్డ శ్రమ ఫలితమేననే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కెరీర్, నైపుణ్యాలు లేదా మానవ సంబంధాలు వృద్ధి చెందడానికి నిరంతర నిబద్ధత అవసరం. ఫలితాలు నెమ్మదిగా వస్తున్నంత మాత్రాన ప్రగతి లేదని అనుకోవడం పొరపాటు.

ఈ మాటల ద్వారా నేర్చుకోవాల్సిన పాఠాలు

కనిపించని శ్రమకు విలువ ఇవ్వండి: విత్తనం నాటిన రోజే పంట చేతికి రాదు. ఫలితం వెంటనే కనిపించకపోయినా శ్రమ ఎప్పటికీ వృథా పోదు.

సుదీర్ఘ ప్రయాణానికి సిద్ధపడండి: శ్రమ అనేది రోజురోజుకూ తోడవుతూ పోతుంది. కాలానుగుణంగా అది పెద్ద ఫలితాన్ని ఇస్తుంది.

నిలకడతో కూడిన ప్రయత్నం: ఒక్క విత్తనంతో మార్పు రాదు. రోజురోజుకూ ప్రయత్నాలు పెంచుకుంటూ పోతేనే భవిష్యత్తులో ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి.

పనిపై మాత్రమే దృష్టి పెట్టండి: ఫలితాలు ఎప్పుడూ మన చేతుల్లో ఉండవు. కానీ మనం చేసే ప్రయత్నం, అనుసరించే విధానం పూర్తిగా మన నియంత్రణలోనే ఉంటాయి.

గుర్తుంచుకోండి -ప్రతి రోజూ కోత కోయడానికి పంట ఉండకపోవచ్చు. కానీ ప్రతి రోజూ ఒక విత్తనం నాటే అవకాశం మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది. మనం ఇవాళ నాటే చిన్న ప్రయత్నమే, రేపటి పెద్ద విజయానికి పునాది. ఫలితం ఆలస్యమైందని నిరాశపడకండి, ఎందుకంటే ప్రకృతిలో ఏదీ తొందరపడి పండదు. మీ శ్రమను ఎవరూ చూడకపోయినా, అది ఎప్పటికీ వృథా కాదు. గమ్యం కంటే, ఆ దిశగా మీరు వేసే ప్రతి అడుగే నిజమైన విలువ. కాబట్టి, పంటను చూసి కుంగిపోకండి. విత్తనాన్ని నమ్మి ముందుకు సాగండి. అదే నిజమైన విజేత లక్షణం!


# మేఘాల్లో చదువులు! మట్టిలో బడులు!!



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ యువతను దృష్టిలో ఉంచుకుని రెండు కీలక ప్రకటనలు చేశారు. పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, వచ్చే ఏడాదిలో కోటిమంది యువ భారతీయులకు కృత్రిమ మేధ (ఏఐ)లో శిక్షణ ఇచ్చే కార్యక్రమం. దేశవ్యాప్తంగా యువత ఆందోళనలు వారి ఆకాంక్షలను, అసంతృప్తిని ప్రత్యక్షంగా బయటపెట్టిన తరుణంలోనే ఈ హామీలు వచ్చాయి. జేఈఈ, నీట్‌వంటి తీవ్ర పోటీగల పరీక్షల కోసం కుటుంబాలు భారీగా ఖర్చు చేస్తున్న దేశంలో, ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ఖచ్చితంగా మార్పు తీసుకురాగలదు. ఏఐ ప్రాధాన్యత పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ కోసం యువతను సిద్ధం చేయాల్సిన అవసరం కూడా ఉంది. అయితే, ఇదే నెలలో దేశంలోని పలు ప్రాంతాల్లో పాఠశాల విద్యార్థులు మరింత ప్రాథమికమైన డిమాండ్‌ను ముందుకు తెచ్చారు, "పనిచేసే బడి కావాలి" అని. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో విద్యార్థులు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ఫిర్యాదులు పట్టించుకోకపోవడంతో ఒక సందర్భంలో మంత్రి కాన్వాయ్‌నే అడ్డుకున్నారు. ఉపాధ్యాయులు, బడికి వేసిన రోడ్లు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, సురక్షితమైన తరగతి గదులు వంటివి వారి డిమాండ్లలో ఉన్నాయి. 2025 జులైలో రాజస్థాన్ ఝులావర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల పైకప్పు కూలిపోయి ఏడుగురు విద్యార్థులు మృతిచెందారు, మరికొందరు గాయపడ్డారు. ఈ విషాదం రాష్ట్రవ్యాప్త భద్రతా ఆడిట్‌కు దారితీసి, వేలాది అసురక్షిత, శిథిల పాఠశాలలను గుర్తించింది. ఇటీవల వార్తల్లోకెక్కిన రాజస్థాన్‌లోని రాంపురా-కన్వార్‌పురా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కూడా 2025 సెప్టెంబర్‌లో శిథిలంగా వర్గీకరించబడిన వాటిలో ఒకటి. అప్పటినుంచి పిల్లలు ఆవుల కొట్టంలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. తాత్కాలికమని భావించిన ఈ ఏర్పాటు దాదాపు ఏడాదిపాటు కొనసాగింది, చివరకు యువత నేతృత్వంలోని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) బృందం అక్కడికి చేరుకుంది. వారి 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారంలో భాగంగా ఈ పాఠశాలను పరిశీలించడానికి వెళ్లిన బృందంపై గ్రామస్తులు దాడి చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అయితే, ఈ ఒత్తిడి తక్షణ ఫలితాన్నిచ్చింది. 18మంది పిల్లలు ఇప్పుడు ఆవుల కొట్టంనుంచి బయటపడ్డారు, కొత్త పాఠశాల భవనం నిర్మిస్తామన్న హామీ లభించింది.

పిల్లలు ఆవుల కొట్టంలో చదువుకోవడాన్ని, ఏఐ-నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించాలన్న జాతీయ ఆకాంక్షతో ఎలా సమన్వయం చేయగలం? మరో ముఖ్యమైన అంశం -కోటి మంది యువతకు ఏఐలో శిక్షణ ఇవ్వడమంటే ఏమిటో ఇంకా పూర్తి స్పష్టత లేదు. వారు ఏం నేర్చుకుంటారు? ఎవరు అర్హులు? ఎంతస్థాయి శిక్షణ ఉద్దేశించారు? మూల్యాంకనం ఎలా జరుగుతుంది? లక్ష్యం ప్రాథమిక ఏఐ అక్షరాస్యతా, లేక ఉద్యోగ ఆధారిత సాంకేతిక నైపుణ్యాలా? ఈ తేడా ముఖ్యమైనది. భారత్‌లో ఇప్పటికే 'యువ ఏఐ ఫర్ ఆల్' అనే మౌలిక ఏఐ అక్షరాస్యతా కార్యక్రమం ఉంది. ఇది ఏఐ అంటే ఏమిటో, దాన్ని ఎలా బాధ్యతాయుతంగా వాడాలో తెలియజేయడానికి రూపొందించారు. కానీ మౌలిక ఏఐ అక్షరాస్యత, కోటిమందిని ఏఐ ఇంజినీర్లుగా లేదా ఉద్యోగ-సన్నద్ధ సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దడంకంటే పూర్తి భిన్నమైనది. ఈ హామీ స్వాగతించదగినదే, అయితే దాని కార్యాచరణ వివరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ డిజిటల్ భవిష్యత్తులోకి ప్రవేశిస్తున్న యువతకు ఎలాంటి విద్యా పునాది లభిస్తోంది అన్నది కూడా అంతే ముఖ్యమైన ప్రశ్న. ఆన్‌లైన్ కోచింగ్ తరగతికి ఒక పరికరం, విద్యుత్, కనెక్టివిటీ, చదువుకోవడానికి ప్రశాంతమైన స్థలం, బోధన నుంచి ప్రయోజనం పొందడానికి తగినంత మౌలిక జ్ఞానం అవసరం. తీవ్రమైన ఏఐ శిక్షణకు ఇంకా ఎక్కువ అవసరం. అధునాతన సాంకేతికతతో పనిచేయడానికి ముందు, పిల్లలు నమ్మకంగా చదవగలగాలి, గణితాన్ని అర్థం చేసుకోగలగాలి, తార్కికంగా ఆలోచించగలగాలి, సొంతంగా సమస్యలను పరిష్కరించగలగాలి. ఇక్కడే భారత పాఠశాలలు కీలకంగా మారతాయి. ఇటీవలి నీతి ఆయోగ్ నివేదిక, ఏఎస్ఈఆర్ డేటాను ఉటంకిస్తూ, కనీసం ప్రాథమిక వ్యవకలన సమస్యను పరిష్కరించగల మూడో తరగతి పిల్లల శాతం 2014లో 25.4 శాతం నుంచి 2024కి 33.7 శాతానికి పెరిగిందని పేర్కొంది. అయినా దాదాపు మూడింట రెండొంతుల మంది ఇప్పటికీ దీన్ని చేయలేకపోతున్నారు. పాఠశాలలు అంటే హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రెండూ కావాలి. భవనాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, విద్యుత్, నీరు, రోడ్లు, ఫ్యాన్లు, డిజిటల్ పరికరాలు హార్డ్‌వేర్‌ను నిర్మిస్తే, ఉపాధ్యాయులు, బోధనా నాణ్యత, అభ్యాస సామగ్రి, పిల్లలకు బోధించే వాతావరణం సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తాయి. ఉపాధ్యాయులు లేకుండా, సరిగ్గా సన్నద్ధం కాకుండా, సమర్థంగా బోధించలేకుండా ఉంటే, రంగురంగుల పాఠశాల భవనం మంచి అభ్యాస ఫలితాలను ఇవ్వదు.

ఏఐ పోటీలో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు దేశాలను -అమెరికా, చైనాను పరిశీలిస్తే, అవి రెండు పూర్తి భిన్నమైన మార్గాలను అనుసరించాయని అర్థమవుతుంది. అమెరికా వద్ద అపారమైన వనరులున్నాయి, ఇతర దేశాల్లో శిక్షణ పొందిన ప్రతిభను -భారత్‌కు చెందిన అత్యంత నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లతో సహా విస్తృతంగా ఉపయోగించుకోగలిగింది. కానీ భారత్ పరిమాణంగల దేశం, కేవలం చిన్న ఉన్నత వర్గాన్ని విద్యావంతులను చేసి, తన అత్యంత ప్రతిభావంతులైన వ్యక్తుల్లో అధిక సంఖ్యాకులు మెరుగైన నిధులు కలిగిన విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, కంపెనీలకు వలస వెళ్లడాన్ని చూస్తూ కూర్చోవడం ద్వారా తన సాంకేతిక భవిష్యత్తును నిర్మించలేదు. చైనా వేరే మార్గాన్ని అనుసరించింది. ఉన్నత సంస్థలతోపాటు సామూహిక విద్యను నిర్మించడం, తన శాస్త్రీయ, సాంకేతిక పునాదిని విస్తరించడం, పరిశోధన, సాంకేతిక సామర్థ్యంలో భారీగా పెట్టుబడి పెట్టడం. కొన్ని ఉన్నత సంస్థలు అకస్మాత్తుగా ప్రపంచస్థాయికి ఎదగడం వల్ల చైనా ఏఐ శక్తిగా ఆవిర్భవించలేదు. పాఠశాలలతో ప్రారంభమయ్యే విస్తృత విద్యా, సాంకేతిక సామర్థ్య సంచయనంపైనే అది ఆధారపడింది. ఇదే భారత్ ఎదుర్కోవాల్సిన విషయం. నాసిరకం విద్యా సముద్రం మధ్యలో ఉన్న శ్రేష్ఠత ద్వీపంపై ఏఐ అగ్రరాజ్యాన్ని నిర్మించలేం. శిఖరం ముఖ్యమే, పునాది కూడా అంతే ముఖ్యం. భారత్‌కు ఐఐటీలు, ఐఐఎస్‌సీ వంటి అద్భుతమైన సంస్థలున్నాయి. అవి అసాధారణ ప్రతిభను తయారు చేశాయి. కానీ సాంకేతిక అగ్రరాజ్యంగా ఎదగాలని ఆకాంక్షించే దేశాలు, అసాధారణ సంస్థలు, వ్యక్తుల సన్నని పొరపైనే శాశ్వతంగా ఆధారపడలేవు. విజయవంతమైన దేశాలు ప్రాథమిక విద్యలో పెట్టుబడి పెడతాయి. ఎందుకంటే సాంకేతికత అంతిమంగా మానవ సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ఏఐ ప్రోత్సాహం అక్షరాస్యత, గణిత సామర్థ్యం, తార్కికత, మంచి ఉపాధ్యాయుల అవసరాన్ని తొలగించదు. దానికి ప్రీమియంను మరింత పెంచుతుంది. భారత్‌కు రెండు దార్శనికతలూ అవసరం. యువతకు కొత్త సాంకేతికతల్లో శిక్షణ ఇవ్వాలన్న ఆకాంక్ష, ఆ భవిష్యత్తుకు దారితీసే పాఠశాలను సరిచేయాలన్న సంకల్పం. భారత్ యువతను క్లౌడ్‌లోకి పంపాలనుకుంటోంది. కానీ ఆ పిల్లవాడు ఇంకా ఆవుల కొట్టంలోనే కూర్చుని ఉంటే ఏమవుతుంది? ■




చాలామంది ఆర్థిక విజ్ఞానం అంటే కేవలం ఎక్కువ విషయాలు తెలుసుకోవడమే అనుకుంటారు. కానీ అది మన రోజువారీ నిర్ణయాలను సరిగా తీసుకోవడంపై ఆధారపడి ఉంటుంది. ఆలోచించి ఖర్చు చేయడం, చిన్న ఆర్థిక సమస్యలు పెద్దవి కాకముందే పరిష్కరించుకోవడం, నేర్చుకున్న విషయాలను అలవాట్లుగా మార్చుకోవడం, భవిష్యత్తును బలపరిచే నిర్ణయాలపై దృష్టి పెట్టడమే అసలైన ఆర్థిక విజ్ఞానం. ఆర్థిక విజ్ఞానం అంటే తెలుసుకున్నది కాదు, ఆచరించి అలవాటుగా మార్చుకున్నదే. చిన్న సరైన నిర్ణయాలే మీ ఆర్థిక భవిష్యత్తుకు నిజమైన పునాది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## ఏఐకి కనిపించని కళంకిత చొక్కా!



జర్మనీ డిజైనర్ సైమన్ వెకర్ట్ రూపొందించిన 'డిజిటల్ కామోఫ్లాజ్' చొక్కా చూడటానికి వికారంగా, గజిబిజిగా కనిపించే హవాయియన్ షర్ట్‌లాగే ఉన్నా, దీని వెనుక ఒక ప్రత్యేక ఉద్దేశం దాగివుంది. కృత్రిమ మేధ ఆధారిత సీసీటీవీ కెమెరాలు ధరించిన వ్యక్తిని మనిషిగా గుర్తించకుండా చేయడమే దీని లక్ష్యం. "ఏఐ వ్యవస్థలు మనిషి అంటే ఏమిటో నేర్చుకోలేదు, లక్షలాది శిక్షణా చిత్రాల్లో మనుషులు గణాంకపరంగా ఎలా కనిపిస్తారో మాత్రమే నేర్చుకున్నాయి" అని వెకర్ట్ వివరించారు. అంచులు, కాంట్రాస్ట్‌లు, ఆకృతి ప్రవణతలను బట్టి, తలభుజాల ఆకృతి, శరీర నిష్పత్తులను బట్టి యంత్రం మనిషిని గుర్తిస్తుందని, అదే దాని బలహీనతని ఆయన చెప్పారు. ఆసక్తికరంగా, ఈ నమూనాను రూపొందించడానికి కూడా ఏఐనే వాడారు. 'అడ్వర్సేరియల్ లూప్' అనే ప్రక్రియ ద్వారా, డిటెక్షన్ వ్యవస్థకు ఒక నమూనాను చూపించి, అది ఎంత విశ్వాసంతో మనిషిని గుర్తిస్తుందో కొలిచి, ఆ విశ్వాసం పూర్తిగా కుప్పకూలేవరకూ దాన్ని సవరిస్తూ పోయారు. మనుషులకు మాత్రం ఈ రంగురంగుల, దాదాపు హిప్నాటిక్ నమూనా కళ్లకు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. కానీ ఏఐ కెమెరాలకు మాత్రం అది ఏమీ లేనట్టుగానే నమోదవుతుంది!

# ఈ ఆహారాలు తింటే రోగనిరోధక శక్తి డబుల్

మన శరీరంలో రెండో మెదడు ఎక్కడ ఉంటుందో తెలుసా? అది మన పొట్ట. పొట్ట ఆరోగ్యంగా ఉంటేనే మన మూడ్ బాగుంటుంది. అన్ని పనులు సజావుగా చేయడానికి శరీరం కూడా సహకరిస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చివరికి చర్మం కూడా కాంతివంతంగా మెరుస్తుంది. కానీ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ప్రతి ఒక్కరినీ వేధిస్తున్నాయి. వీటన్నింటికీ ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారంలో ఒక ముఖ్యమైన అంశం తగ్గిపోవడమే. అదే 'ఫైబర్' (పీచు పదార్థం). ప్రముఖ గ్యాస్ట్రో స్పెషలిస్ట్ డాక్టర్ పాల్, మన వంటింట్లో దొరికే సాధారణ పదార్థాలతోనే పొట్టను ఎలా క్లీన్ చేసుకోవచ్చో వివరించారు. ఆయన సూచించిన ఆ ఐదు సూపర్ ఫుడ్స్ ఏంటి? ఫైబర్ అనేది జీర్ణవ్యవస్థకు ఒక క్లీనర్ లాగా పనిచేస్తుంది. ఇది మనం తిన్న ఆహారం సాఫీగా కదలడానికి సహాయపడటమే కాకుండా, మన పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందిస్తుంది. ఫైబర్ అందించడంలో వేయించిన శనగలు అగ్రస్థానంలో నిలుస్తాయి. ప్రతి 100 గ్రాముల శనగలలో సుమారు 17 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇందులో ఉండే ఇన్‌సోల్యూబుల్ ఫైబర్, ప్రోటీన్ మిమ్మల్ని ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంచుతాయి. వీటిని చిరుతిండిగా నేరుగా తీసుకోవచ్చు లేదా సలాడ్లలో కలుపుకోవచ్చు. మన ఇళ్లలో సాధారణంగా వాడే నల్ల మినుములలో ఒక కప్పుకు 16 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇందులో కరిగే, కరగని ఫైబర్స్ రెండూ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, మన పొట్టలోని మంచి బ్యాక్టీరియాను పోషిస్తాయి. పప్పు మఖానీ లేదా అన్నంలో కలిపి తీసుకోవడం వల్ల గుండెకు కూడా మేలు జరుగుతుంది. చియా విత్తనాలు ఇప్పుడు సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందాయి. కేవలం రెండు టేబుల్ స్పూన్ల చియా విత్తనాల్లో 10 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇవి పొట్టలోకి వెళ్ళగానే జెల్ లాగా మారి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. బ్లడ్ షుగర్ లెవల్స్ స్థిరంగా ఉండటానికి కూడా ఇవి తోడ్పడతాయి. డాక్టర్ పాల్ వీటిని పెరుగుతో కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. చూడటానికి చాలా చిన్నవిగా ఉన్నా, రాస్ప్‌బెర్రీస్ ఫైబర్ పవర్‌హౌస్‌లు. ఒక కప్పు రాస్ప్‌బెర్రీస్‌లో 8 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇవి మంచి బ్యాక్టీరియాకు మద్దతు ఇవ్వడమే కాకుండా,

శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. వీటిని స్మూతీలలో లేదా ఓట్స్‌లో కలిపి తీసుకోవచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యాన్ని ఇచ్చే పండు జామ. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. రోజూ

ఒక జామ పండు తినడం వల్ల జీర్ణవ్యవస్థ మొత్తం శుభ్రపడుతుంది. ఆరోగ్యకరమైన పొట్టే సంతోషకరమైన జీవితానికి ఆధారం. డాక్టర్ పాల్ సూచించిన ఈ ఐదు పదార్థాలను మీ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల జీర్ణ సమస్యల నుండి శాశ్వత ఉపశమనం పొందవచ్చు. ఇవి కేవలం మీ పొట్టనే కాకుండా, మీ పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.





# ఆహారాలు కుక్కర్‌లో ఉడికించి తింటే.. కిడ్నీలు మటాష్! జాగ్రత్త మరీ..

వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. దాదాపు ప్రతి ఇంట్లోనూ ప్రెషర్ కుక్కర్లు వాడుతారు. అన్నం వండటం నుంచి సాంబారు తయారీ వరకు త్వరగా వంట పూర్తి చేయడానికి, సమయం, గ్యాస్ ఆదా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. కానీ వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. అందువల్ల ఈ రకమైన ఆహారాలను ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు.సాధారణంగా చాలా మంది కుక్కర్‌లో బియ్యం వండుతారు. కానీ బియ్యాన్ని ఎప్పుడూ కుక్కర్‌లో వండకూడదు. ఎందుకంటే ఇలా కుక్కర్‌లో బియ్యం వండడం వల్ల ఆర్సెనిక్ అనే విష పదార్థం విడుదల అవుతుంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఓపెన్ పాత్రలో మాత్రమే బియ్యం వండటం మంచిది. పాలకూర, మెంతులు, కొల్లార్డ్ ఆకుకూరలు వంటి ఆకుకూరలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల వాటి పోషకాలు నశించి, మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి వాటిని సాధారణ పాన్‌లో తక్కువ వేడి మీద ఉడికించడం మంచిది. బీన్స్‌లో లెక్టిన్ అనే సహజంగా లభించే టాక్సిన్ ఉంటుంది. ఇది సరిగ్గా ఉడికించకపోతే జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఫుడ్ పాయిజనింగ్‌కు కూడా కారణమవుతుంది. అలాగే, ప్రెషర్ కుకింగ్ బీన్స్‌లోని లెక్టిన్‌ను వేగంగా విచ్ఛిన్నం చేస్తుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి ఈ కూరగాయలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం మంచిది కాదు. ప్రెషర్ కుక్కర్‌లో పాలు మరిగించడం వల్ల దాని సహజ నిర్మాణం మారి అది పెరుగులా మారుతుంది. తద్వారా దాని పోషక విలువలు తగ్గుతాయి. పాలు మరిగించడానికి స్టీల్ లేదా నాన్-స్టిక్ పాన్ ఉత్తమం. టమోటాలు, చింతపండు లేదా పుల్లని పదార్థాలను ప్రెషర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల అవి ఆమ్లంగా మారతాయి. ఇది శరీరానికి హానికరం. కాబట్టి వాటిని స్టీల్ లేదా మట్టి పాత్రలో ఉడికించడం మంచిది. బీన్స్, కొన్ని ధాన్యాలు సహజ విష పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని ప్రెజర్ కుక్కర్‌లో పూర్తిగా తొలగించలేం. కాబట్టి, వాటిని రాత్రంతా నానబెట్టి ఆపై తక్కువ వేడి మీద ఓపెన్ పాత్రలో ఉడికించడం ఆరోగ్యకరమైనది.




## ప్యాకేజీ ఫుడ్‌తో క్యాన్సర్ ముప్పు!

ఆధునిక జీవనశైలిలో మనకు సమయం దొరకడమే కష్టమవుతోంది. అందుకే త్వరగా తయారయ్యే ఇన్స్టంట్ ఫుడ్స్, ప్యాక్ చేసిన పానీయాలు, ఎక్కువ కాలం నిల్వ ఉండే ఆహార పదార్థాల వైపు అందరం మొగ్గు చూపుతున్నాం. కానీ మనం సౌకర్యవంతంగా భావిస్తున్న ఈ ఆహారమే మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని మీకు తెలుసా?ఆహారం పాడవకుండా, ఎక్కువ కాలం తాజాగా ఉంచేందుకు కంపెనీలు వాడే కొన్ని కెమికల్స్.. నిశ్శబ్దంగా మన శరీరంలో క్యాన్సర్ కణాలను పెంచుతున్నాయని తాజా అంతర్జాతీయ పరిశోధనలో తేలింది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, పురుషుల్లో వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్‌లకు ఈ నిల్వ కారకాలే ప్రధాన శత్రువులని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఆ ప్రమాదకరమైన ప్రిజర్వేటివ్స్ ఏంటి? ఫ్రాన్స్‌లోని 'యూనివర్సిటీ పారిస్ సిటీ' పరిశోధకులు సుమారు 1,05,260 మందిపై సుదీర్ఘ కాలం పాటు జరిపిన అధ్యయన ఫలితాలను 'ది బిఎమ్?జె (ఃఓఏ)' జర్నల్‌లో ప్రచురించారు. ప్యాక్ చేసిన ఆహారాల్లో వాడే 17 రకాల ప్రిజర్వేటివ్స్ గురించి వారు పరిశీలించగా, అందులో కొన్ని సాధారణ కెమికల్స్ క్యాన్సర్ రిస్క్‌ను విపరీతంగా పెంచుతున్నట్లు గుర్తించారు. పొటాషియం సోర్బేట్: ఇది మొత్తం క్యాన్సర్ ముప్పును 14 శాతం, రొమ్ము క్యాన్సర్ ముప్పును 26 శాతం పెంచుతున్నట్లు తేలింది.సోడియం నైట్రైట్: మాంసం నిల్వ ఉంచేందుకు వాడే ఈ కెమికల్ వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 32 శాతం ఎక్కువగా ఉంది.పొటాషియం నైట్రేట్: దీని వల్ల రొమ్ము క్యాన్సర్ ముప్పు 22 శాతం పెరుగుతోంది.సల్ఫైట్లు: ఆహారంలో వీటి పరిమాణం ఎక్కువైతే సాధారణ క్యాన్సర్ రిస్క్ 12 శాతం పెరుగుతుంది.అసిటేట్లు: ఇవి రొమ్ము క్యాన్సర్ ముప్పును 25 శాతం పెంచుతాయని పరిశోధనలో వెల్లడైంది. ఆహారం నిల్వ ఉండటానికి వాడే ఈ రసాయనాలు మన శరీరంలోని రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు)ను పెంచి, క్యాన్సర్ కణాలు వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తాయి. సహజమైన యాంటీ ఆక్సిడెంట్ ప్రిజర్వేటివ్స్ పెద్దగా నష్టం చేయకపోయినా.. సోడియం ఎరిథోర్బేట్ వంటి కొన్ని రసాయనాలు మాత్రం అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

## రాత్రి భోజనానికి ఏది ప్రయోజనకరం

రాత్రి పూట అన్నం తింటే బాగుంటుందా? లేదా రోటీ తింటే బాగుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతుంటుంది. రాత్రి పూట ఈ రెండింటిలో ఏదీ తీసుకుంటే మంచిది? వీటి శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి? దీనిపై నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు. రాత్రి భోజనంలో అన్నం తినాలా లేక రోటీ తినాలా అనేది తరచుగా ప్రజలను కలవరపెట్టే ప్రశ్న. నిపుణులు సమాధానం మీ జీవనశైలి, జీర్ణ సామర్థ్యం, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. రెండూ పోషకమైనవి. కానీ కొన్ని తేడాలు ఏ విందు ఎంపిక ఉత్తమమో నిర్ణయిస్తాయి. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ కంటే బియ్యం వేగంగా జీర్ణమవుతాయి. రాత్రిపూట జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది. అందుకే బియ్యం శరీరంపై ఎక్కువ ఒత్తిడిని కలిగించదు. తెల్ల బియ్యం తేలికగా ఉంటుంది. అలాగే కడుపు, ప్రేగులపై ఒత్తిడిని కలిగించదు. ఇది నిద్రకు కూడా సహాయపడుతుంది. కానీ జాగ్రత్తగా ఉండండి. వడ్డించే పరిమాణాలను అదుపులో ఉంచండి. ఎల్లప్పుడూ పప్పుధాన్యాలు, కూరగాయలను పక్కన పెట్టుకోండి. బ్రెడ్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా గోధుమ, జొన్న లేదా మల్టీగ్రెయిన్ పిండి అయితే. రాత్రిపూట రోటీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, బరువును నియంత్రించుకోవాలనుకునే వారికి రోటీ మంచిదని నిపుణులు భావిస్తున్నారు. ఇక రోటీలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. అన్నం త్వరగా జీర్ణమవుతుంది. అందుకే రాత్రిపూట ఆకలిగా ఉన్నవారికి 1-2 రోటీలు మంచి ఎంపిక. బియ్యంలో ఉండే ట్రిప్టోఫాన్ తేలికపాటి విశ్రాంతినిస్తుంది. అందువల్ల రాత్రిపూట తేలికపాటి భోజనాన్ని ఇష్టపడేవారు కొంచెం అన్నం తినవచ్చు. బరువు తగ్గాలనుకుంటున్నారా ? అయితే రాత్రిపూట రోటీ మంచిది. జీర్ణశక్తి బలహీనంగా ఉందా లేదా తేలికైన భోజనం కావాలనుకునేవారికి అన్నంమంచి ఎంపిక.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ- అన్నం రెండూ రాత్రిపూట మంచివి. అది మీ ఆరోగ్యం, అవసరాన్ని బట్టి ఉంటుంది.

# మటన్‌లోని ఈ పార్ట్ తింటే ఇక తిరుగుండదంతే



మేక మెదడు (మటన్ బ్రెయిన్) కూర బలహీనంగా ఉన్న పిల్లలకు, ఆపరేషన్ల నుండి కోలుకుంటున్న వారికి, కండరాల నిర్మాణానికి అద్భుతమైన పోషకాహారం. ఇందులో తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ ఉంటాయి. రక్తం గడ్డకట్టకుండా చేసి, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. నాన్ వెజ్ ప్రియులు మటన్ (మేక మాంసం) ను ఎంతో ఇష్టంగా తింటారు.. అయితే.. మేకలోని పలు భాగాలు.. ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంటాయి.. ఒక్కో పార్ట్.. ఒక్కో ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.. మటన్ తిల్లి, తలకాయ, లివర్, పాయా అన్ని స్పెషలే.. అయితే.. మేక మెదడు కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది.. మేక మెదడులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ః12, ఐరన్, భాస్వరం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి.. ఇవి మెదడు ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, రక్త ఉత్పత్తి, కండరాల బలానికి మేలు చేస్తాయి. కణాల మరమ్మత్తుకు సహాయపడటమే కాకుండా.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నాన్-వెజ్ ఆహారాన్ని ఇష్టపడేవారికి, ప్రత్యేకించి ఆరోగ్య ప్రయోజనాలను కోరుకునేవారికి మేక మెదడు కూర ఒక అద్భుతమైన ఎంపిక అని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ వంటకం కేవలం రుచిని మాత్రమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఎదుగుతున్న పిల్లలకు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి, ఇటీవల ఆపరేషన్ల నుండి లేదా గాయాల నుండి కోలుకుంటున్న వారికి, అలాగే కండరాల నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాయామం చేసేవారికి ఈ కూర చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మేక మెదడులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ పదార్థాలు శరీరానికి శక్తిని అందించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి, హృదయ ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. తద్వారా రక్తహీనతను నివారిస్తుంది. ప్రోటీన్ కండరాల మరమ్మత్తుకు, పెరుగుదలకు కీలకం. అంతేకాకుండా, మేక మెదడు రక్తం గడ్డకట్టకుండా చేసి, శరీరంలో రక్త ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని కూడా పెంచుతుంది. తద్వారా ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచే గుణాలు కూడా దీనిలో ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే కొలెస్ట్రాల్, కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల గుండె జబ్బులు ఉన్నవారు మితంగా తీసుకోవాలి. ఈ రుచికరమైన కూరను తయారుచేయడానికి, ముందుగా తాజా మేక మెదళ్లను పసుపు, ఉప్పు వేసిన నీటిలో 2-3 నిమిషాలు ఉడికించి, శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత, నూనెలో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. శుభ్రం చేసిన మెదళ్లను వేసి, పసుపు, ఉప్పు, కారం కలిపి నిదానంగా వేయించుకోవాలి. లవంగాలు, దాల్చినచెక్క, యాలకులు, మరాఠీ మొగ్గ, అనాస పువ్వు, జీలకర్ర, ధనియాలు, గసగసాలతో తయారుచేసిన మసాలా పేస్ట్‌ను వేసి, తగినంత నీళ్లు పోసి ఉడికించాలి. మెదళ్లు మెత్తబడిన తర్వాత ముక్కలుగా కట్ చేసి, మూతపెట్టి పది నిమిషాలు ఉడికించి, చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరిపోతుంది..

## 'చాలా నమ్మకంగా ఉన్నా'.. టీమిండియాలోకి రీఎంట్రీపై రుతురాజ్ గైక్వాడ్ ధీమా

- పరుగులు చేయడంపైనే దృష్టి ఉందన్న సీఎస్‌కే కెప్టెన్
- నిలకడగా రాణించి టీమిండియా అవకాశం కోసం ఎదురుచూస్తానని వెల్లడి
- రషీద్-సూర్యవంశీ పోరుపై పెద్దగా ఆలోచించలేదని వ్యాఖ్య
- ఇప్పుడు మ్యాచ్‌లు ఎక్కువగా చూడడం లేదని వెల్లడి
- దేశవాళీ సీజన్‌పై రుతురాజ్ పూర్తి ఫోకస్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాలోకి తిరిగి రావడంపై భారత బ్యాటర్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పూర్తి విశ్వాసంతో ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో పరుగులు సాధిస్తూ తన స్థానాన్ని తిరిగి సంపాదించుకోవడంపైనే దృష్టి పెట్టినట్లు చెప్పాడు. అవకాశం వచ్చినప్పుడు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపాడు. టీమిండియాలోకి పునరాగమనంపై మంగళవారం కోయంబత్తూర్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా రుతురాజ్‌ను మీడియా ప్రశ్నించింది. దీనికి స్పందిస్తూ.. "చాలా నమ్మకంగా ఉన్నా. మళ్లీ వెళ్లి పరుగులు చేయడంపైనే దృష్టి. ఇన్నాళ్లూ పరుగులు సాధిస్తూనే ఉన్నా. ఇక నిలకడగా రాణిస్తూ అవకాశం కోసం ఎదురుచూడాలి" అని చెప్పాడు.

ప్రస్తుతం జాతీయ జట్టులో చోటు కోసం దేశవాళీ క్రికెట్‌లో రుతురాజ్ తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. తన బ్యాటింగ్‌పై నమ్మకం ఉందని స్పష్టం చేశాడు. దేశవాళీ సీజన్ మొదలుకానున్న నేపథ్యంలో రాబోయే టోర్నీలపై దృష్టి పెట్టినట్లు తెలిపాడు. ఇదిలా ఉంటే.. అఫ్ఘనిస్థాన్‌తో భారత్ తలపడనున్న నేపథ్యంలో రషీద్ ఖాన్, యువ భారత బ్యాటర్ సూర్యవంశీ మధ్య ఆసక్తికర పోరు ఉంటుందా? అని రుతురాజ్‌ను అడిగారు. అయితే ఈ పోరుపై తాను పెద్దగా ఆలోచించలేదని చెప్పాడు. "మీరు మీ దేశానికి మద్దతు ఇవ్వాలని కోరుకుంటారు.. నేనూ అంతే, నా దేశానికి మద్దతివ్వాలని కోరుకుంటాను" అని అన్నాడు.

జట్టులో లేనప్పుడు తాను మ్యాచ్‌లను ఎక్కువగా చూడనని తెలిపాడు. ప్రస్తుతం తన సాధనపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు రుతురాజ్ తెలిపాడు. ప్రాక్టీస్‌తో పాటు దేశవాళీ టోర్నీలు కూడా ఉండటంతో టీమిండియా మ్యాచ్‌లను రోజూ చూడటం సాధ్యం కావడం లేదన్నాడు.

దులీప్ ట్రోఫీ తర్వాత ఇరానీ కప్ జరగనుంది. ఆ తర్వాత రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టోర్నీలు ఉన్నాయి. ఈ టోర్నీల్లో రాణించి మరోసారి భారత జట్టులో చోటు దక్కించుకోవాలని రుతురాజ్ చూస్తున్నాడు.

# ఆఫ్ఘాన్ సిరీస్‌కు టీమిండియా ప్రకటన

## శ్రేయాస్‌కు కెప్టెన్సీ
## హార్దిక్‌కు చోటు దక్కలేదు
## వైభవ్ సూర్యవంశీకి అవకాశం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. శ్రేయాస్ అయ్యర్‌కు కెప్టెన్సీ అప్పగించగా.. హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు జట్టులో చోటు దక్కలేదని సమాచారం. 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి తొలిసారి అవకాశం లభించింది. గత సిరీస్‌ల్లో పెద్దగా ఆకట్టుకోని సంజు శాంసన్‌కు మరోసారి అవకాశం ఇచ్చారు. ఇషాన్ కిషన్ కూడా జట్టులో ఉన్నాడు. శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ తదితరులు జట్టులో చోటు దక్కించుకున్నారు. భారత్–ఆఫ్ఘనిస్తాన్ మధ్య టీ20 సిరీస్ సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. మూడు మ్యాచ్‌లు సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్నాయి.

## నన్నే లైట్ తీసుకుంటారా.. ఇది నా స్టామినా! దులీప్ ట్రోఫీలో దుమ్ము రేపుతున్న షమీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా క్రికెట్ లో ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ.. ఆటగాళ్లను ఎందుకు పక్కన పెడతారో ఒప్పటికీ అర్థంకాని ప్రశ్నే. ఫామ్ లో ఉన్నప్పటికీ.. ప్రూవ్ చేసుకుంటున్నప్పటికీ.. నెగ్లెక్ట్ చేయాలనుకుంటే ఎంత మొత్తుకున్నా.. ఫ్యాన్స్ నుంచి ఎంత డిమాండ్ వచ్చినా లైట్ తీసుకుంటారు. అలా బలైన ఆటగాళ్లలో షమీ ఒకరు. టీమిండియా సెలెక్టర్లు, కోచ్ లు పక్కన పెట్టినప్పటికీ.. తన టాలెంట్ ఏంటో, సత్తా ఏంటో చాటుతున్నాడు. ప్రస్తుతం దులీప్ ట్రోఫీలో ఆడుతున్న మహమ్మద్ షమీ.. తన పేస్ బౌలింగ్ తో దుమ్ము దులుపుతున్నాడు. బెంగళూరులో జరుగుతున్న సెమీఫైనల్ 1, డే3 మ్యాచ్ లో.. ఈస్ట్ జోన్ తరఫున ఆడుతున్న షమీ తన అద్భుతమైన పేస్ తో సెంట్రల్ జోన్ ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. దీంతో సెంట్రల్ జోన్ 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిపోయింది. ఈస్ట్ జోన్ తరఫున షమీ కీలకమైన రెండు వికెట్లు పడగొట్టడంతో సెంట్రల్ జోన్ పతన ప్రారంభమైంది. ఆ తర్వాత మరో పేసర్ ముకేష్ కుమార్ నాలుగు వికెట్లు తీసుకోవడంతో మ్యాచ్ పై పట్టు సాధించారు.

స్ట్ ఇన్నింగ్స్ లో సెంట్రల్ జోన్ 266 రన్స్ చేసింది. లోయర్ ఆర్డర్స్ సపోర్ట్ తో రింకూ సింగ్ 60 రన్స్ తో పోరాటం చేసి స్కోర్ లో కీలక పాత్ర పోషించాడు. ఇక ఈస్ట్ జోన్ నుంచి చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 81 బంతులలో 92 రన్స్ తో చెలరేగగా.. మరో ప్లేయర్ అభిమన్యు ఈశ్వరన్ 69 రన్స్ ఇద్దరూ కలిసి 161 రన్స్ భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో ఈస్ట్ జోన్ కూడా 266 రన్స్ చేయగలిగింది. సెంట్రల్ జోన్ నుంచి 4 వికెట్లు తీసుకుని హర్ష్? దుబే ఒక్కడే కొంత ప్రభావం చూపించాడు. ఇక సెకండ్ ఇన్నింగ్స్ లో షమీ, ముకేష్ కుమార్ దెబ్బకు 158 రన్స్ కే ఆలౌట్ అయ్యింది. దీంతో ఈస్ట్ జోన్ విజయం ఖాయం అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# తెలుగు సినిమాకు రూ.4 కోట్లు డిమాండ్ చేసిన మ్యాడీ







మలయాళి ముద్దుగుమ్మ మమితా బైజు ఒక్కసారిగా టాప్ ఆఫ్ ది సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ అయింది. ఈమె నటిగా ఇండస్ట్రీలో అనెడుగు పెట్టి దాదాపుగా పదేళ్లు అవుతుంది. అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు వరుస సక్సెస్‌లను సొంతం చేసుకుంది. 2024లో వచ్చిన ప్రేమలు సినిమాతో తమిళ్, తెలుగు భాషల్లోనూ పాపులారిటీ సొంతం చేసుకున్న మమితా బైజు తాజాగా విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాతో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరి పోయింది. అందంతో పాటు అభినయం కావాలంటే మమిత బైజును తమ సినిమాల్లో ఎంపిక చేసుకోవాలి అనుకునే స్థాయికి ఆమె చేరింది అంటే ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాలో కొన్ని సీన్స్ లో ఏకంగా స్టార్ హీరో సూర్యను డామినేట్ చేసే విధంగా నటించింది అంటూ కొందరు రివ్యూల్లో రాసిన విషయం తెల్సిందే. అందుకే మమిత క్రేజ్ ఒక్కసారిగా పెరిగింది.

**మమిత బైజు వరుస హిట్స్...**

ఇన్నాళ్లు మలయాళ సినిమాలు మాత్రమే చేసిన మమిత బైజు గత ఏడాది కాలంగా పూర్తిగా తమిళ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆమె ఒక మలయాళ సినిమాతోనూ వచ్చింది. 2026లో ఈమె నటించిన నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అన్ని సినిమాల్లోనూ ఈమె పోషించిన పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి నటించిన జన నాయగన్ ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒరిజినల్ వర్షన్ లో శ్రీలీల పోషించిన పాత్రలో మమిత బైజు నటించిన విషయం తెల్సిందే. శ్రీలీల కంటే చాలా బెటర్‌గా మమిత బైజు నటించిందని, యాక్షన్ సీన్స్‌లోనూ వావ్ అనిపించింది అంటూ ప్రశంసలు కురిపించారు. ఇక విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాలోని మమిత బైజు నటన, చిలిపితనం, అందం ఇలా అన్ని విషయాలు పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్నాయి.

**కోలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు...**

మలయాళ సినిమాలు ఈమె తక్కువ కమిట్ కావడానికి కారణం పారితోషికం అనే వార్తలు వస్తున్నాయి. తమిళ్, తెలుగు సినిమాల పారితోషికాలతో పోల్చితే మలయాళ సినిమాల పారితోషికాలు దాదాపు సగం, అంతకంటే తక్కువగా ఉంటాయి. అందుకే మలయాళ సినిమాలు వస్తున్నప్పటికీ పారితోషికం ఇష్యూ కారణంగా నో చెబుతుంది అంటూ అక్కడి స్థానిక మీడియా మమితపై విమర్శలు చేస్తూ రాస్తున్నారు. తమిళంలో ఈమె ఒక్క సినిమాకు మొన్నటి వరకు రెండు కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమా విజయంతో ఆ పారితోషికం ఏకంగా రూ.3 కోట్లకు పెరిగిందని తెలుస్తోంది. తమిళ్‌లో ఈమె ఇటీవల ఒక సినిమాకు సైన్ చేసిందని, అందుకు గాను రూ.3 కోట్ల పారితోషికం ఒప్పందం జరిగిందని తమిళ మీడియా కథనాలు వచ్చాయి. మమిత ఇప్పటి వరకు తెలుగు సినిమా సైన్ చేయలేదు.

**టాలీవుడ్ మూవీలో మమిత బైజు...**

ఒక స్టార్ హీరో సినిమాలో మమిత ను హీరోయిన్‌గా నటింపజేయడం కోసం సంప్రదించారని తెలుస్తోంది. మమిత అందుకు ఓకే చెప్పిందట, కానీ పారితోషికం గా రూ.4 కోట్లు కావాలంటూ డిమాండ్ చేసిందని తెలుస్తోంది. ఇప్పటి వరకు పారితోషికం విషయంలో తుది చర్చలు జరగలేదని, మమిత కాస్త తగ్గించుకుంటే నిర్మాతలు ఆమెకు అడ్వాన్స్ ఇస్తారని ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. టాలీవుడ్‌లో హీరోయిన్స్ కి భారీ పారితోషికం ఇవ్వడం ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతుంది. కనుక తమిళ్ లో రూ.3 కోట్లకు ఓకే చెప్పిన మమిత, తనకు ఉన్న క్రేజ్, టాలీవుడ్ లో ఉన్న ఆనవాయితీ కారణంగా రూ.4 కోట్ల పారితోషికం డిమాండ్ చేసి ఉంటుందని అంటున్నారు. టాలీవుడ్‌లో సాలిడ్ హిట్‌తో ఎంట్రీ ఇస్తే మమితకు అంతకు మించిన పారితోషికం దక్కినా ఆశ్చర్యం లేదు. ఇంతకు మమిత ఏ హీరోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతుంది అనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965